Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
22-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక:40

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...

**కనీసం మానవత్వం చూపని సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు**

సమాజం ఎటువైపు పోతుంది..

హీరోలంటే.. తెరపైన కాదు.. నిజజీవితంలో చూపాలి

హీరోలను అరెస్టు చేయకుండా ఏమైనా చట్టాలు ఉన్నాయా..?

ఉంటే చెప్పండి.. అలా నడుచుకుంటాం :

తల్లి చనిపోయి.. కుమారుడు ఆస్పత్రిలో ఉంటే కనీసం ఒక్కరూ చూడలేదు

అసెంబ్లీలో భావోద్వేగానికి గురైన సీఎం రేవంత్‌రెడ్డి

నల్లగొండ, (క్రైమ్ మిర్రర్): కొన్నికొన్ని సంఘటనలు చూస్తే మనసు చలించిపోతుందని, అసలు సమాజం ఎటువైపు పోతుందని బాధేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీలో సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.

- మిగతా 2వ పేజీలో



## ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర

పదేళ్ల పాలనలో వెయ్యేళ్ల సంపాదన

అప్పులతో రాష్ట్రాన్ని దవాళా తీయించిన కెసిఆర్

అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కుటుంబం

కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం కట్టారు

రైతుభరోసాపై చర్చలో బిఆర్ఎస్‌ను కడిగేసిన రేవంత్ రెడ్డి

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. రైతుబంధుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ సహా, మంత్రులు, ఎమ్మెల్యేలు విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనతో బిఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తెలంగాణలో ఆర్థిక విధ్వంసం సృష్టించి,అభివృద్ధిని అడ్డుకున్న బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఎందరో బలిదానాలతో ఇచ్చిన తెలంగాణను అప్పులకుప్పగా మార్చారని అన్నారు.

- మిగతా 2వ పేజీలో



## కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

**వరుసదాడుల్లో భారీగా మాదకద్రవ్యాల పట్టివేత**

**న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల డేగకన్ను**

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోండగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. ఇటీవలి కాలంలో వరుసగా డ్రగ్స్ పట్టివేతలు కలకలం రేపుతున్నాయి.

2లో

## హామీలు,మేనిఫెస్టోలపై బిఆర్ఎస్ అబద్దాలు

కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు

దళితుడిని సిఎం చేస్తానని దగా చేసిన కెసిఆర్

అసెంబ్లీలో హరీష్ రావువ్ ఆయఖ్యలపై మండిపడ్డ కోమటిరెడ్డి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అసెంబ్లీలో కాళేశ్వరం నీళ్లపై జగడం మొదలైంది. మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటి రెడ్డి సవాల్ విసిరారు. నల్గొండ జిల్లాకు కాళేశ్వం నీరు చేరాయన్నా దానిపై సభలో గందగోళం ఏర్పడింది. దీంతో మంత్రి కోమటి రెడ్డి సభలో మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో కాళేశ్వరం నీళ్లు ఒక్క ఎకరానికి ఇచ్చినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానని మంత్రి అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.

2లో



## రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

**గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది**

**వివిధ కొర్రీలతో రైతులకు ఎగమానం పెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర : కేటీఆర్**

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రైతులకు ఇచ్చే రైతు బంధ పథకంలో వివిధ కారణాలతో ఎగనామం పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకం లబ్ధిదారులకు ఉన్నది ఉన్నట్టు ఇచ్చే ఉద్దేశం ఉంటే రైతుబంధుపై చర్చ ఎందుకు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నిలదీశారు.



## రెండు రోజులపాటు ప్రధాని మోదీ కువైట్ పర్యటన

న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): ప్రధాని మోదీ రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య శాంతి, భద్రత, స్థిరత్వం ముఖ్యమన్నారు. సిరియాలో అసద్ బాషర్ ప్రభుత్వం నిర్వీర్యం కావడం, గాజాలో ఇజ్రాయిల్ దాడులు పెంచిన నేపథ్యంలో.. ప్రధాని మోదీ గల్ఫ్ పర్యటన చేపట్టడం ఆసక్తిని పెంచింది. కువైట్ టాప్ నేతలతో చర్చలు జరపనున్నామని, రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోనున్నట్లు వెల్లడించారు. సుమారు 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్ పర్యటనకు వెళ్తున్నారు.

## నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు

**తనపై ఆరోపణలన్నీ సత్యదూరం**

థియేటర్ నాకు గుడి లాంటిది

**అక్కడ ప్రమాదం జరగడం బాధగా ఉంది**

ఆరోజు జరిగిన ఘటన తెల్లారి తెలిసింది

**బాధిత కుటుంబానికి అండగా ఉన్నా**

మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ



2లో




## రైతుబంధుపై వాడీవేడీ చర్చ

కెటిఆర్ తీరుపై విరుచుకుపడ్డ అధికార ఎమ్మెల్యేలు

పాలమూరును ఎండబెట్టిన ఘనులని జూపల్లి విమర్శలు

# ఆర్థిక విధ్వంసంతో అభివృద్ధికి పాతర



(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికీ అభివృద్ధిని అడ్డుకుంటూ కాళ్ల్లో కట్టెలు పెడుతున్నారని, వీరిని ఎలా ఆదర్శంగా తీసుకుని పాలించగలమని ప్రశ్నించారు. అప్పుల కారణంగా వడ్డీలకే సంపాదన సరిపోతోందని లెక్కలతో సహా వివరించారు. గత ఆర్థిక మంత్రి తప్పుడు లెక్కలతో ఆర్‌బిఐని కూడా మోసం చేశారని అన్నారు. అలాగే రైతుబంధు పేరుతో రాళ్లూ రప్పలు, ప్లాట్లు, రోడ్లకు నిధులు ఇచ్చారని అంటూ..ఇప్పుడూ అలాగే చేయాలనడం దుర్మార్గమని అన్నారు. రైతులను ఆదుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వేలకోట్లు వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్‌లెట్ కట్టలేదన్నారు. నాలుగు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల పాలనలో బాత్‌రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని పరోక్షంగా కెసిఆర్ గురించి అన్నారు. మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఆర్థికమంత్రిగా ఈటల రాజేందర్ కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలని చూస్తున్నారని, పాలన చేయకుండా, అభివృద్ధి సాగకుండా చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక లగచర్ల కేసుపై పరోక్షంగా మాట్లాడుతూ...పరిశ్రమలు రాకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు. కోట్ల రూపాయలతో

లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నా, తప్పేనని అంటున్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండిపడ్డారు. కొడంగల్ లో పరిశ్రమలు పెట్టొద్దా.. ఉద్యోగాలు ఇవ్వొద్దా.. మా పిల్లలు డాక్టర్లు కావద్దా అని అన్నారు. అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతా అని అందుకే చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్కిల్ వర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇచ్చారు. దీనిపై ప్రతిపక్షం చేసిన నానాయాగీ వల్ల ఆ మొత్తాన్ని అదానీకి తిరిగి ఇచ్చాం. రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం వల్ల రాష్ట్రానికి నష్టం. రెండు సార్లు సీఎం అయ్యి.. వందేళ్ల విధ్వంసం చేసి.. వెయ్యేళ్లకు సరిపడా మీరు సంపాదించుకున్నారు' అని సీఎం ఆరోపించారు. తొమ్మిదిన్నర ఏళ్ల భారాస పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారని.. పదేళ్లు కష్టపడి కేసీఆర్ 'కూలేశ్వరం' కట్టారని సీఎం ఎద్దేవా చేశారు.

# నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. గతంలో పలువురి హీరోల అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టా. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదు. చాలా ఈవెంట్లు పెట్టాలని అనుకున్నాం. ఈ ఘటన తర్వాత అన్నింటినీ రద్దు చేశాం. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి స్పెషల్ అనుమతి తీసుకుని, మా నాన్నను వెళ్లమని చెప్పాను. అదీ కుదరదని అన్నారు. కుదిరితే సుకుమార్‌గారిని వెళ్లమని చెప్పారు. అదీ కాదన్నారు. నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. కానీ, నా క్యారెక్టర్‌ను చాలా తక్కువ చేసి మాట్లాడుతున్నారు. ఇది మాత్రం మనసుకు తీసుకోలేకపోతున్నా. మీరు థియేటర్‌కు వచ్చి ఎంజాయ్ చేయాలని నేను సినిమాలు చేస్తున్నా. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నాం. తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం'

## పుష్పా-2 ఘటన ఎంతో కలిచివేసింది...

(మొదటి పేజీ తరువాయి)

పుష్పా-2 ఘటన అసెంబ్లీ సమావేశంలో భాగంగా పుష్పా-2 సినిమా బెన్‌ఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రస్తావన సందర్భంగా సీఎం మాట్లాడారు. పుష్పా-2కు సంబంధించి టిక్కెట ధరలు విషయంలో, బెన్‌ఫిట్ షోకు సంబంధించి ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. కానీ బెన్‌ఫిట్ షోకు వస్తే జనం కిక్కిరిసి ఉంటారని, కనీసం జ్ఞానం లేకుండా లేకుండా, పోలీసులకు సరైన సమాచారం ఇవ్వకుండా థియేటర్‌కు రావడంతో ఒక మహిళ చనిపోవడంతోపాటు ఆమె కుమారుడు అపస్మార స్థితిలో ఉన్నాడని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కనీసం చలనం కూడా లేకుండా అక్కడ ఉండి సినిమా చూస్తా అనడం దేనికి సంకేతమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంకా అక్కడే ఉంటే మరింత ప్రమాదం జరుగుతుందని సినీహీరో అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు ఇప్పటికే ఒకరు చనిపోయారు, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని చెప్పినా కూడా వెళ్లకుండా ఉండటంతో మీరు ఇక్కడే ఉంటే అరెస్టు చేయాల్సి వస్తుందని అనడంతో అప్పుడు వెళ్లిపోయారన్నారు. అది కూడా వెళ్లే సమయంలో ఓపెన్‌టాప్ జీపులో చేతులు బయటకు ఊపుతూ కనీసం ఎవరూ చనిపోయారు, ఎవరూ గాయాలు పాలయ్యారు అని చూడకుండా ఉండటం ఎంత వరకు సబబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రమాదంలో గాయపడిన బాబు పరిస్థితి ఆందోళన కరంగా ఉందని కనీసం సినీ పెద్దలు కానీ, రాజకీయ ప్రముఖలు కానీ వెళ్ల లేదని ఇదా అధ్యక్ష మానవత్వం అంటే అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జైలులో ఉన్నందుకు అల్లుఅర్జున్‌కు పదుల సంఖ్యలో పరామర్శలు, ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని, అల్లుఅర్జున్ ఏమైనా గాయపడ్డారా..? ఏమైనా జరిగిందా..? అని నిలదీశారు. ఒక్క రోజు జైలులో ఉంటేనే మీకు అలా ఉంటే అక్కడ ఒకరి ప్రాణం పోవటంతో, ఏమీన తెలియని చిన్నారి కోమాలోకి వెళ్లిపోతే బాధ కలగదా అని అన్నారు. అల్లుఅర్జున్‌ను కావాలనే ప్రభుత్వం అరెస్టు చేసిందని పదేళ్లు పాలించిన ఒక నాయకుడు ట్విటర్‌లో ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడుతున్నారని, సమాజం ఎటువైపు పోతుందని ఆయనకు కనీస మానవత్వం కూడా లేదా అని ప్రశ్నించారు. అదే మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే మనం ఊరుకుంటామా అని అన్నారు. మరీ అలాంటప్పుడు సినీ హీరోలను అరెస్టు చేయవద్దని ఏమైనా చట్టాలు ఉన్నాయా.. లేకపోతే చేయండి అధ్యక్షా.. అలానే చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఒకింత అసహనానికి లోనయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన చట్టం ప్రకారం పోలీసులు నడుచుకుంటారని వారు రాజకీయ నాయకులా.. సినీ హీరోలా అని చూడరని అన్నారు. నిజంగా హీరోలంటే తెరపైన కాదు.. నిజజీవితంలో ఎలా ఉండాలో చూపిస్తే వారిని ప్రేమిస్తే అభిమానులకు మేలు జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా అర్థంపర్థంలేని కామెంట్లు చేయకుండా కనీస మానవత్వాన్ని చాటుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

ఇలాంటి ఘటనలు ఎవరూ హర్షించరు : అక్బరుద్దీన్ సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను మానవత్వం ఉన్న ఎవరూ హర్షించరని, దానికి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అన్నారు.

# రైతుబంధుపై వాడీవేడీ చర్చ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పాలమూరు ప్రాజెక్టులపై గత బిఆర్ఎస్ అబద్దాలుచెబుతోందని, ఒక్కరాకు నీరందించినట్లు నిరూపించినా రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారరని మండిపడ్డారు. నిజాలు చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. పాలమూరును ఎండబెట్టి ఇవ్వాళ్ల నీతులు చెబుతున్నారని అన్నారు. దమ్ముంటే నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని అన్నారు. రైతులను మోసం చేసి వారి గురించి మాట్లాడుతున్నారని అదికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా కెటిఆర్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు వారి గురించి కెటిఆర్ కన్నీరు ఒలకబోస్తున్నారుని పెద్దపల్లి ఎమ్మెల్యే మండిపడ్డారు.కౌలురైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మరో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో కరీంనగర్‌కు చుక్కనీరు రాలేదన్నారు. కాళేశ్వరం పేరుతో అడ్డంగా దోచుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గతంలో కట్టిన ప్రాజెక్టులే శరణ్యమయ్యాయని అన్నారు. అంతకుముందు రైతుభరోసాపై కెటిఆర్ మాట్లాడగా పలువురు సభ్యులు తీవ్ర విమర్శలు గుప్పించారు. కెసిఆర్ పాలనపై మండిపడ్డారు. సాగు విస్తీర్ణం పెరగాలనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇచ్చామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. '201920లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలుంది. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలని నివేదికలో చెప్పారు. రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వం ఇచ్చిన నోట్ స్పష్టం చేస్తోంది. 4.50 లక్షల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. పోడు పట్టాలున్న గిరిజనులకు రైతుబంధు ఇస్తారో.. లేదో ప్రభుత్వం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. లేకపోతే.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి మంత్రి చెప్పేవారు కాదు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ 20 శాతం మంది రైతులకే వస్తోంది. రైతుబంధు యథాతథంగా ఇస్తామంటే.. ఈ చర్చ ఎందుకు? పత్తి, కంది 8 నెలల పంట.. ఆర్థిక సాయం ఒక పంటకు ఇస్తారా? రెండు పంటలకు ఇస్తారా అనేది ప్రభుత్వం చెప్పాలి. పామాయిల్, మామిడి, ఉద్యాన పంటలకు రైతుభరోసా ఇస్తారా? 3 పంటలు సాగు చేసే రైతులకు మూడు విడతలుగా ఇస్తారా? మూడో పంటకు ఇవ్వాలని గతంలో రేవంత్ అన్నారు.అసెంబ్లీ సమావేశాలు పది రోజులు పొడిగించాలి. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథపై చర్చ చేపట్టాలి. నల్గొండ జిల్లా అభివృద్ధిపై కూడా ఒకరోజు చర్చ చేపట్టాలి. గతంలో జరిగిన తప్పులు ఎత్తిచూపితే మీకు ఇబ్బందిగా ఉంది. గతంలో చేపట్టిన ప్రాజెక్టులకు మాత్రం డబ్బా కొట్టడం సబబా? భారాస హయాంలో 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస పాలనలో సగటున 19.2 గంటల విద్యుత్ ఇచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 24 గంటలు ఇస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నారు. సభ వాయిదా వేసి నల్గొండ జిల్లాకు వెళ్లి పరిస్థితులు పరిశీలిద్దాం. 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చూపెడితే భారాస శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తుంది. రైతుబంధు మీద కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారం చేసింది. రైతు బతుకును మార్చిన గేమ్ ఛేంజర్ రైతుబంధు' అని కేటీఆర్ అన్నారు.

## రైతు బంధు ఇస్తే... అసలు చర్చ ఎందుకు..?

రైతుభరోసాపై ప్రభుత్వం చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతుబంధు రూ. 21,283 కోట్ల దుర్వినియోగం జరిగిందని మంత్రి తుమ్మల చెప్పారని, 2019-20లో సాగు విస్తీర్ణం 141 లక్షల ఎకరాలని మంత్రే చెప్పారని గుర్తు చేశారు. 2020-21లో సాగు విస్తీర్ణం 204 లక్షల ఎకరాలు అని మీరు ఇచ్చిన నివేదికలో ఉందని, రైతుబంధు ఇవ్వడం వల్లే సాగు విస్తీర్ణం 2 కోట్ల ఎకరాలకు పెరిగిందన్నారు.నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుందన్నారు. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల చాలా కష్టంతో సాగు చేస్తారన్నారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక పత్తి 45 లక్షల ఎకరాల్లో పండుతుందని, ఈ పంట కాలం 8 నెలలు, మరి పత్తి రైతుకు ఒకటే పంటకు ఇస్తారా..? రెండు పంటలకు ఇస్తారా..? అలాగే కంది పంట కాలం కూడా 8 నెలలు.. కాబట్టి కంది పంటకు ఒకటే సారి ఇస్తారా..? రెండు సార్లు ఇస్తారా..? లేదా అనేది చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల ఎందుకు ప్రస్తావించారని నిలదీశారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకం అయితే.. 25 శాతం మంది రైతులకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు.

## కొత్త సంవత్సరం వేళ డ్రగ్స్ కలకలం

అయితే న్యూఇయరే కొందరు డ్రగ్ ఫెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు.లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను మన రాష్ట్రంలోకి రావడానికి ముందే అడ్డుకోగలుగుతున్నామని తెలిపారు. గత 15 రోజుల కాలంలో 641 కిలోల గంజాయి, 15

## హామీలు,మేనిఫెస్టోలపై బిఆర్ఎస్ అబద్దాలు

చర్చకు రావాలని హరీష్ రావు, కేటీఆర్ లకు సవాల్ విసిరిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండకు నీళ్లు ఎవరు ఇచ్చారో అడగాలని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలో ఎకరాకు కాళేశ్వరం నీళ్లు ఇచ్చారని నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వల్లే ఏఎంఆర్‌బీ వచ్చిందని గుర్తు చేశారు.తన బావ, మామ నల్గొండ ప్రజలను చంపేస్తారా? వాళ్ళని చంపేయండి అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీని సరిచేస్తున్నారన్నారు. అందుకు కూడా తన బావ, మామ అడ్డుపడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. 24గంటల కరెంట్ ఇవ్వలేదని లాగ్ బుక్స్ తెచ్చి చూపిస్తా అన్నారు. ఎక్సైజ్ టెండర్లు ఒక ఏడాది ముందు పెట్టారు.. రూ.2 వేల కోట్లు ముందుగా వసూలు చేశారన్నారు. కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం 14 గంటల కరెంటు మాత్రమే ఇచ్చారన్నారు. నేను సబ్ స్టేషన్ వెళ్లి చెక్ చేశానని తెలిపారు. నేను ఎమ్మెల్యే, ఎంపీగా గత పదేళ్లుగా పని చేశానని సభలో తెలిపారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. ఎక్సైజ్ టెండర్లు 2లక్షలు పెట్టీ రూ.2వేల కోట్లు వసూళ్లు చేశారు? ఆ డబ్బులు ఎక్కడికి వెళ్ళాయో తెలీదన్నారు. తెలంగాణ వచ్చాక నష్టపోయిన జిల్లా నల్గొండ అని తెలిపారు. తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అన్నారు కేసీఆర్ మాట తప్పారని తెలిపారు. హామీల గురించి, మేనిఫెస్టోల గురించి బిఆర్ఎస్ మాట్లాడడంవిడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన..వందేళ్లు వెనక్కి తీసుకెళ్ళారని కీలక వ్యాఖ్యలు చేశారు. కూలిపోయే ప్రాజెక్టులు మాత్రమే కట్టారన్నారు. ఇంటింటికి నీళ్ల ఇయ్యకపోతే ఓట్లు అడుగా అన్నావ్ అన్నారు. సిరిసిల్లకు పోదాం ఏ ఇంటికి నీళ్లు వస్తున్నాయో తెలుస్తుందన్నారు. నల్గొండ జిల్లా సూర్యాపేటకు వెళ్దాం అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టింది ఎవరు? అని ప్రశ్నించారు. బావ,బామ్మర్దికి నల్గొండ జిల్లాపై కోపం ఎందుకని

# రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోలేదు

## స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధివిధానాలే సభ ముందు ఉంచాం. భారాస ఏది చెబితే.. అది అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే.. చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధులో కోతలు విధిస్తామని మేం చెప్పలేదు. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధివిధానాలు నిర్ణయిస్తాం' అని తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు 7వరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం శాసనసభ ప్రారంభం కాగా

స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. రైతు భరోసా ప్రక్రియపై సభ్యులు సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను సంక్రాంతి పండుగ నాటికి ఖరారు చేసి అనంతరం రైతు భరోసా చెల్లింపులు జరుపుతామని మంత్రి ప్రకటించారు. ఈ చర్చలో భాగంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017-18లో రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి సీజన్‌కు ఎకరాకు రూ.4వేలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని, 2018-19లో ఈ మొత్తాన్ని రూ.5వేలకు పెంచామన్నారు. ఈ పథకంలో పేర్కొన్నట్లు భూమిని సాగుచేసే రైతులకు మాత్రమే ఇవ్వాలని, అయితే ఈ పథకం అమలులో చాలా తేడా ఉందన్నారు. దీనిని సక్రమంగా అమలు చేసేందుకు వివిధ నిధులను నిర్ణయించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. పలువురు నిపుణులు, రైతుల సలహాలు, సూచనలు తీసుకుని ఈ కమిటీ విధివిధానాలను సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం జనవరిలో అమలు చేయాలని భావించిన ఈ పథకానికి సంబంధించి సభలోని సభ్యుల అభిప్రాయాలను కూడా సేకరించి.. వీటన్నింటిని క్రోడీకరించి తుది విధివిధానాలు ఖరారు చేసి ప్రభుత్వం సిద్ధమైంది. రైతు బీమాను సంక్రాంతి నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# స్వీట్ షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం వ్యాన్ ముగ్గురు మృతి

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా దేవరకొండలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున దేవరకొండ శివార్లలోని పెద్ద దర్గా వద్ద వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అదుపుతప్పి స్వీట్ షాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణంగా తెలుస్తున్నది. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.సత్యసాయి జిల్లాలో..ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోగా, మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గుడిబండ, అమరాపురం మండలాలకు చెందిన 14 మంది మినీ వ్యాన్‌లో ఇటీవలే తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మళ్లీ తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున.. మడకశిర మండలం బుళ్లసముద్రం వద్ద ఆగి ఉన్న లారీని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 14 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. క్షతగాత్రుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## టవర్ ఎక్కిన హెూంగార్డు

## ఎన్నికల హామీని నెరవేర్చాలంటూ డిమాండ్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తమకు ఉద్యోగాలివ్వాలని ఓ మాజీ హెూంగార్డు ఆందోళనకు దిగారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు దిగేది లేదంటూ హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియం వద్ద టవర్‌పైకి ఎక్కి భీష్మించుకు కూర్చున్నారు. రోడ్డుమీద పడ్డ తమ జీవితాలను ఆదుకోవాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో హెూంగార్డుగా విధులు నిర్వహించిన వీరాంజనేయులు.. టవరెక్కి ఆందోళనకు దిగారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో విధులు నిర్వహించానని చెప్పారు. 250 మంది హెూంగార్డులను సమైక్య పాలకులు అన్యాయంగా తొలగించారని తెలిపారు. పదేండ్లపాటు విధులు నిర్వహించామని వెల్లడించారు. అప్పట్లో అన్ని డిపార్ట్‌మెంట్లలో విధులు నిర్వహించామని, తమకు గుర్తింపుగా సర్టిఫికెట్లు, బ్యాంక్ అకౌంట్లు, హెల్త్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని తమపై కక్షగట్టిన ప్రభుత్వం విధుల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అధికారంలోకి రాగానే తమను విధుల్లోకి తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. ఏడాది గడుస్తున్నా తమను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తమ గురించి అసెంబ్లీలో చర్చించాలని, తొలగించిన 250మంది హెూంగార్డులను విధుల్లోకి తీసుకొని తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏడో రోజు ప్రారంభమైన శాసన సభ సమావేశాలు

### రైతు భరోసాపై చర్చ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఏడో రోజు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు. శాసనమండలి ముందుకు నాలుగు సవరణ బిల్లులు వచ్చాయి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల సవరణ బిల్లులు, పంచాయతీ రాజ్ సవరణ బిల్లు, భూ భారతి సవరణ బిల్లులు వచ్చాయి. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. హైదరాబాద్‌లో ఏడాదిలో మౌలిక వసతుల కల్పనపై చర్చించాలని తీర్మానం ఇచ్చింది. మహాలక్ష్మీ పథకంపై చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది.

# ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందే : మండలి చైర్మన్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భూభారతి బిల్లుపై స్వల్పకాలిక చర్చ జరుగుతున్నది. ఈ సందర్భంగా భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయని విపక్ష సభ్యులు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దృష్టి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఇలాంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి చైర్మన్ సూచించారు. అదేవిధంగా ప్రొటోకాల్ అమలులో అలసత్వం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 2024 బిల్లును, తెలంగాణ పంచాయతీరాజ్ బిల్లును మండలిలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ప్రస్తుతం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ కొనసాగుతున్నది.

# తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు

### కొడంగల్‌ను అభివృద్ధి చేయడం తప్పా

### విద్య,వైద్య సౌకర్యాలు వారికి వద్దా


### బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అభివృద్దిని అడ్డుకుంటూ..గతంలో తాము చేసిందే అభివృద్ధి అని చెబుతూ..అదే ఆదర్శంగా తీసుకోవాలని చెబుతున్న బిఆర్ఎస్ తీరుపై తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొడంగల్ అభివృద్దకి మోకాలడ్డుతున్న బిఆర్ఎస్ నేతల తీరును దుయ్యబట్టారు. నల్లమల్ల అడవుల్లో జంతువలను తొక్కుకుంటూ వచ్చిన తాను వారిలాగా రాజకీయంగా ఎదగలేదన్నారు. లగచర్ల ఘటనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. 'కొడంగల్ ప్రజలకు నా జీవితాంతం ఏం చేసినా తక్కువే. స్వాతంత్యం వచ్చాక కొడంగల్ నుంచి ఒక్కరూ మంత్రి కాలేదు. నాకు సీఎంగా అవకాశం వచ్చింది. కొడంగల్ నియోజకవర్గంలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని నేను అనుకోవడం తప్పా. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కు కూతవేటు దూరంలో ఉన్న ముచ్చర్లలో ఫార్మా సిటీ పెట్టడం తప్పు కానప్పుడ, సాగు, త్రాగు నీరు లేని చోట భూములు తీసుకుంటే తప్పా అంటూ ప్రశ్నించారు. నాలుగు గ్రామాల్లో భూసేకరణ చేసి కంపెనీలు తేవాలని అనుకున్నా. కోట్ల రూపాయలు పంపించి, మందు తాగించి దాడులు చేయించారు. అధికారులు వెళ్తే రాళ్లు, రప్పలతో దాడులు చేయించారు. కొడంగల్‌లో కంపెనీలు పెట్టొద్దా, ఉద్యోగాలు ఇవ్వవద్దా, మెడికల్ చదువులు వద్దా. అని ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడితే తొక్కుకుంటూ పోతా అని అందుకే అంటున్నా. అన్నీ వద్దు అన్నాక అభివృద్ధి పథంలో నడిపించడం ఎట్లా సాధ్యం అవుతుంది. దొంగలకు సద్దులు మోస్తున్నారు. నల్లమల అడవుల నుంచి కూరమృగాల మధ్య నుంచి వచ్చాను. గుంటూరు విజ్ఞాన్‌లో చదువుకుని రాలేదు. సామాన్యుడిగా వచ్చాను. అయ్య పేరు చెప్పుకుని రాలేదు. ఎమ్మెల్యేలను ఒత్తిడి చేసి సియోల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పంపించలేదు. కాళ్లల్లో కట్టె పెట్టి అడ్డంపడుతున్నారు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి విషయంలో అడ్డుపడితే తెలంగాణ సమాజం క్షమించదన్నారు. గత పదేళ్ల విధ్వంసం గురించి తెలంగాణ సమాజం తెలుసుకోవాలని అన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి సోనియా తెలంగాణ ఇస్తే పదేళ్లపాటు అధికారం చెలాయించి వెయ్యేళ్లకు సరిపడా సంపాదించుకున్నారని అన్నారు.

# శాసన సభ పదినిమిషాల ఆలస్యాన్ని తప్పుబట్టిన హరీశ్‌రావు

### గత ప్రభుత్వంలో ఏనాడూ ఇలా జరగలేదు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వం హయాంలో ఏనాడూ శాసన సమావేశాలు ఆలస్యంగా ప్రారంభం కాలేదని, ప్రజాప్రతినిధులే సభా నిబంధనలు పాటించకుంటే ఎలా అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడారు. సమయం 10:10 కావొచ్చింది. ఈ సెషన్‌లో ఏ ఒక్క రోజు కూడా అసెంబ్లీ పది అంటే పది గంటలకు ప్రారంభం కాలేదు. మీరు లాస్ట్ సెషన్ చూడండి.. పదేండ్లు సభ నడిపితే.. పది అంటే పది గంటలకు కచ్చితంగా ఠంచన్‌గా సభ నడిపాం. సభ సమయ పాలన పాటించడం ముఖ్యం. ప్రతి రోజు ఈ సెషన్‌లో 5, 10, 15 నిమిషాలు ఆలస్యంగా సభ ప్రారంభం కావడం కరెక్ట్ కాదు. సభ అందరికీ ఆదర్శంగా ఉండాలి. మనమే ఇలా ఆలస్యంగా నడపడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు.

# రైతుబంధుపై అసత్య ప్రచారాలు

### రైతులు పచ్చబడుతుంటే.. కొందరి కళ్లు ఎర్రబారుతున్నయ్ : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రైతులు సంతోషంగా ఉండటం ప్రస్తుత ప్రభుత్వానికి ఇష్టం లేదని, రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కళ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. వందల ఎకరాలున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని దుష్ప్రచారం చేశారన్నారు. అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ బుడుగు, బలహీన వర్గాల రాష్ట్రం. నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారు. 7.28 శాతం మంది 5 నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నవారు ఉన్నారని, పదెకరాల పైన ఉన్నవారు కేవలం 1.39 శాతమని, 25 ఎకరాలున్నవారు 0.9 శాతం అని చెప్పారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13 శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారు. 70 శాతం రైతుబంధు పైసలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. మట్టిని నమ్ముకున్న రైతుకు ఎంత చేసినా, ఎంతిచ్చినా తక్కువనన్నారు. కానీ అన్నదాత విషయంలో కోతలు పెడుదామనుకుంటున్నారని చెప్పారు. రైతుకు చేసే సాయాన్ని దానధర్మంగా చూసే ప్రయత్నం చేస్తున్నారు. రైతు భరోసాను భారంగా చూడొద్దన్నారు. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రంలో 47 శాతం మందికి వ్యవసాయం ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, పరోక్షంగా కలుపుకుంటే 65 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలకేమో పెద్దపెద్ద ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, రైతుల విషయానికి వచ్చేసరికి కటింగులు పెట్టేందుకు చూడటం మంచిదికాదన్నారు.


# మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

- ప్రస్తుతం 3 కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో రైల్
- 6 కోచ్‌లుగా మార్చేందుకు ఫ్లాన్ చేస్తున్న ప్రభుత్వం
- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
- ఎల్ అండ్ టీతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ఫ్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## ఎడిటోరియల్



## ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఖర్చు కూడా
# ఒక ఖర్చేనా?

ఎన్నికలనేవి ప్రజాస్వామ్యంలో పండుగ వంటివి. పండగ ఖర్చును చూసి ఎవరూ భయపడరు. ఉన్నవాడు లేని వాడు అంతా తమకు ఉన్న దాంట్లో పండగ చేసుకుంటారు. అలాంటి ప్రజాస్వామ్య పండుగకు ప్రభుత్వం చేసే ఖర్చును బూచీగా చూపించి మోడీ సర్కార్ జమిలీ ఎన్నికలను ముందుకు తెచ్చింది. నిజానికి ఖర్చు మాట పైకి చెబున్నది. లోగుట్టు వేరే. ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఎన్నికల ఖర్చు కూడా ఒక ఖర్చేనా అనిపిస్తుంది సామాన్యుడికి సైతం. ఎన్నికల ఖర్చు ఆదా అంటే.. అది ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆదానా లేక రాజకీయ పార్టీలు పెట్టే ఖర్చులు

తగ్గించుకునేందుకా! లోక్ సభ ఎన్నికలు ఒక సారి, అసెంబ్లీ ఎన్నికలు ఒక సారి వస్తే.. రెండు సార్లు నేతలు ఓటుకు నోటు ఇవ్వాలి, ప్రచారానికి భారీగా ఖర్చు పెట్టాలి, మందు ముక్క కు ఖర్చు పెట్టాలి.. అదే ఒకేసారి ఎన్నికలు వచ్చేస్తే ఖర్చులో ఖర్చు తగ్గిపోతుంది! అసెంబ్లీ ఎన్నికలకు, లోక్ సభ ఎన్నికలకు రెండు సార్లు నోటు ఇవ్వాల్సిన పని ఉండదు, ఇక ప్రచార ఖర్చు అయితే మరింతగా తగ్గిపోతుంది! బహుశా నేతలకు ఒకేసారి ఖర్చు చేసి ఐదేళ్ల పాటు ఇష్టానుసారం వ్యవహరించుకోవ డానికే ఈ జమిలి ఎన్నికల ఆలోచన కాబోలు! అయితే ఈ మాత్రం ఆలోచన, ఈ మాత్రం జ్ఞానం అమెరికా వంటి దేశానికి ఎందుకు లేదో మరి. అక్కడి ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఎన్నికలు పెట్టుకున్నారు. శతాబ్దాల నుంచి అలాగే కొనసాగిస్తూ ఉన్నారు! మన దగ్గర ప్రధానికి అవకాశం ఐదేళ్లు, ముఖ్యమంత్రికి అవకాశం ఐదేళ్లు.. అన్ని ప్రజాస్వామ్య బద్ధ పదవులకూ ఐదేళ్ల కాలాన్ని ఇచ్చింది భారతరాజ్యాంగం. అమెరికాలో మరీ నాలుగేళ్లే అవకాశం. ఐదేళ్లతో పోలిస్తే నాలుగేళ్లు ఒక ఏడాది ముందుగానే గడిచిపోతాయి. సర్దుకోవడానికి ఏడాది పడుతుంది, చివరి ఏడాది ఎన్నికల ఏడాది. మధ్యలో మిగిలింది రెండేళ్ల సమయమే.. అయితే ఏ అమెరికన్ ప్రెసిడెంట్ కూడా నాలుగేళ్లు మరీ తక్కువ కాలం, దాన్ని ఐదేళ్లు చేయాలనో, ఆరేళ్లు చేయాలనో వాదించలేదు! అలా తమ పదవీ కాలాన్ని పెంచుకునే ప్రయత్నాలనూ చేయలేదు!

ఎన్నికల ఖర్చు గురించి తెగ బాధపడిపోతూ ఇప్పుడు భారత ప్రభుత్వం ఒక దేశం ఒక ఎన్నికలు అంటూ వాదిస్తూ ఉంది. అయితే ఏదైనా 'ఒకే' అనేది భారత్‌కు వర్తింపచేయటం చాలా కష్టం. అసలు కుదరదు. ఎందుకంటే మనది భిన్నత్వం! భిన్నత్వంలో ఏకత్వమే భారత ప్రజాస్వామ్యానికి

ఊపిరి పోస్తూ వచ్చింది. అయితే మరీ ముఖ్యంగా 2014 నుంచి ఒకటే ఒకటే.. అనే మాట బాగా వినిపిస్తూ ఉంది. ఒకటే భాష, ఒకటే మతం, ఒకటే పౌరసత్వం, ఒకటే ఎన్నిక.. ఇలాంటి వాదనలు ముఖ్యమైన పదవుల్లోని వారి నుంచి వినిపిస్తూ ఉన్నాయి. ఒక్కక్కటిగా సాధించుకుంటూ ఉన్నారు! మరి ఇప్పుడు ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే ఆ తర్వాత ఐదేళ్లు ఇక ఏం చేసినా అడిగే వారు ఉండరనా!

మొన్నటి వరకూ మోడీజీకి చాలా కష్టం ఉండేది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలంటే కర్ణాటక చుట్టూ నెల రోజుల పాటు తిరగాలి, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే మహారాష్ట్ర కు తనే సీఎం అభ్యర్థిని అన్నట్టుగా ప్రచారం చేయాలి.. ఇలా దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా.. ప్రధానిగా కన్నా.. ఆ రాష్ట్రానికి తనే సీఎం క్యాండిడేట్ అన్నట్టుగా మోడీ ప్రచారం చేసి పెట్టే వాళ్లు! మరి ఈ ఇబ్బంది వద్దనే.. ఒక దేశంలో అన్ని రాష్ట్రాలకూ, అన్ని లోక్ సభస్థానాలకూ ఎన్నికలు జరిగేస్తే? ఆ తర్వాత మోడీ కి ఇలా ముఖ్యమంత్రి అభ్యర్థి తరహాలో ప్రచారం చేయాల్సిన అవసరం తప్పుతుంది! ఇక ఆయన ఎంచక్కా ప్రధానిగా తన పనుల్లో మునిగిపోవచ్చు. అలాగే యూపీ అసెంబ్లీ ఎన్నికలంటే పెట్రో ధరలను పెంచకుండా కొన్నాళ్లు ఓపిక పట్టే వారు, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజు నుంచి పోలింగ్ ముగిసే రోజు వరకూ ధరల హెచ్చులు ఉండేవి కావు. అలాగే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలున్నప్పుడు కొన్ని ప్రజాకర్షక పథకాలు ఉండేవి. ఇక వాటి అవసరం కూడా ఉండదు. ఎలాగూ దేశమంతా ఐదేళ్లకు ఒకసారి అన్ని ఎన్నికలూ అయిపోతాయి కాబట్టి? ఇక ఆ రెన్నాళ్లూ ప్రజాకర్షక పథకాలు అమలు చేస్తే చాలు, ఆ తర్వాత ఐదేళ్లూ ఆడింది ఆట, పాడింది పాట! కార్పొరేట్లకు వంత పాడుకోవచ్చు , సామాన్య ప్రజలు మరో ఐదేళ్ల వరకు సైలెంట్‌గా మూలనపడి ఉంటారు.

# ఏ ఇంట్లోకైనా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా ?

**సి**నీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వ్యవహారంపై కొంత కాలంగా సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. సెలబ్రిటీలు, సామాన్యులు ఇలా ఎవరి ఇంట్లోకి అయినా అనుమతి లేకుండా మీడియా చొచ్చుకు వెళ్లవచ్చా అనేది ప్రశ్న. ఎవరిదైనా ప్రైవేటు స్థలం లేదా భవనంలోకి ఇతర వ్యక్తులు ప్రవేశించాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతోంది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 329 ప్రకారం, అనుమతి లేకుండా ఇతరుల భవనాలు, స్థలాల్లోకి చొరబడటం ట్రెస్ పాసింగ్ అనే నేరం కిందకు వస్తుంది. దానికి సందర్భం, కారణాలను బట్టి మూడు నెలలు, ఏడాది వరకు జైలు శిక్ష ఉందని చట్టం చెబుతోంది. ఈ విషయంలో జర్నలిస్టులకు ఎలాంటి మినహాయింపు లేదు. భారతదేశ చట్టాల ప్రకారం జర్నలిస్టులు, సామాన్య పౌరులు అంతా సమానమే. మీడియా వారైనా సరే, ఏ సామాన్యుడి ఇల్లు అయినా, సెలబ్రిటీ ఇల్లు అయినా వారి గోడ దాటి అనుమతి లేకుండా లోపలికి ప్రవేశిస్తే వారిపై ఆ భవన యజమాని కేసు పెట్టవచ్చు. బ్లిక్ పర్సనాలిటీల వ్యక్తిగత వ్యవహారంపై ప్రజలందరికీ ఉత్సాహం ఉంటుంది. అందుకే మీడియా దాన్ని రిపోర్ట్ చేయవలసి వస్తుంది.

యజమానికి హక్కు సహజంగా ఉంటుంది.

శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే జర్నలిస్టులపై 2020లో ఈ తరహా కేసు పెట్టించారు. తన నివాసంలోకి అక్రమంగా చొరబడ్డారు అంటూ రిపబ్లిక్

కళ్యాణ్ భౌతిక దాడి చేశారు. తరువాత ఫిలిం చాంబర్ లో సినిమా పెద్దలు ఆ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తాజాగా మోహన్ బాబు ఇంటిలోకి మీడియా వెళ్లింది. ఆయనా దాడి చేశారు. ఈ మధ్య ఒక



అదే సందర్భంలో మీడియాపై భౌతిక దాడి సరికాదు. తప్పు చేస్తే చట్టపరంగా వెళ్లాలి అనేది జర్నలిస్టుల వాదన. చొరబడటంలో కూడా చాలా రకాలున్నాయి. ఆయుధాలతో రావడం, రహస్యంగా రావడం, గోడ దూకడం, రాత్రి వేళ రావడం, గేట్లు పగలగొట్టడం.. ఇలా నేరాన్ని బట్టి కేసు తీరు మారుతుంది. ఒకవేళ వేరే వారు అక్కడ గేట్లు పగలగొట్టినా ఆ దారిలో మీడియా వాళ్లు వెళ్ళడం కూడా చట్ట ప్రకారం నేరమే. ఈ స్థలం ఫలానా వారిది ట్రెస్పాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అని

సాధారణంగా కొన్ని ఖాళీ స్థలాల దగ్గర బోర్డులు పెడుతుంటారు. అనుమతి లేకుండా ప్రవేశించిన వారు శిక్షార్హులు అని దీనర్థం. నిబంధన ఇంటికి, ఇతర ప్రైవేటు స్థలాలకు కూడా వర్తిస్తుంది. మీడియా వారికి, సెలబ్రిటీలకు కూడా ఇందులో మినహాయింపు లేదు. కాకపోతే, అమెరికా

వంటి దేశాల్లో ఇది అందరూ పాటిస్తారు. మనదేశంలో చట్టాలపై అవగాహన తక్కువ కాబట్టి, ఎక్కువ మంది దీన్ని గౌరవించరు. కానీ, ఎవరైనా గట్టిగా నిలబడి కేసు పెడితే, కచ్చితంగా చొరబాటు చేసిన వారికి శిక్ష పడుతుంది అంటున్నారు న్యాయనిపుణులు. అంతేకాదు, తమ స్థలం లేదా భవనంలోకి

చొచ్చుకు వస్తున్న వారిని ఆపే హక్కు కూడా ఆ స్థల యజమానులకు ఉంటుంది. అయితే దాని అర్థం భౌతిక దాడులు చేయవచ్చని కాదు. వారిని ప్రవేశించకుండా ఆపవచ్చు అని మాత్రమే చట్టం చెబుతోంది. సాధారణంగా దొంగతనం కోసం, దాడులు చేయడం కోసం, ఆక్రమణ కోసం ఎవరైనా ప్రాపర్టీలోకి వస్తే ట్రెస్పాసింగ్ కేసులు పెడతారు. కానీ మాట్లాడటం కోసం, సమాచారం కోసం, లేదా అసలు ఏ ఉద్దేశం లేకుండా ఊరికే ఇతరుల స్థలంలోకి వెళ్లినా కేసు పెట్టవచ్చా అంటే అవుననే చెబుతోంది చట్టం. అంటే ఇక్కడ చొరబాటుదారుని లక్ష్యం ముఖ్యం కాదు. కాకపోతే ఉద్దేశాన్ని బట్టి శిక్ష తీవ్రత మారవచ్చు. కానీ, అసలు ఏ చెడు ఉద్దేశం లేకుండా వెళ్లినా నేరం నేరమే.

ఒదుకంటే, రేపు ఎవరో ఒకరు నీ ఇంటి ముందుకు వచ్చి కూర్చుంటారు. నాకే ఉద్దేశమూ లేదు. ఊరికే మీ ఇంటి ముందు నుంచుంటా అంటే చెల్లదు కదా? బోర్డు పెట్టినా, పెట్టకపోయినా, ప్రతి ప్రైవేటు ఆస్తి మీద

టీవీ రిపోర్టర్, కెమెరా పర్సన్, ఆ బండి నడిపిన డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. అలాగే 2018లో చెన్నైలోని ఒక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థను వీడియో తీస్తున్న ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అంటే ఈ విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టమవుతోంది. చట్ట ప్రకారం పోలీసులు కూడా ప్రైవేటు ప్రాపర్టీలోకి వెళ్లడానికి స్పష్టమైన కారణం ఉండాలి. ఒకటి వారికి ఎవరైనా ఫిర్యాదు చేసి ఉండాలి లేదా, వారికి అక్కడ తీవ్రమైన నేరం, తక్షణం ఆపించాల్సిన నేరం జరుగుతోందన్న కచ్చితమైన సమాచారం వచ్చి ఉండాలి, లేదా కోర్టు లేదా ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన

సమాచారం వచ్చి ఉండాలి. అప్పుడే మాత్రమే పోలీసులు ప్రైవేటు ప్రాపర్టీలోనికి అడుగు పెట్టగలరు. అయితే భారతదేశంలో చాలా వరకు ఈ చట్టం మీద అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్న వారు కూడా పోలీసులతో అనవసర గొడవ ఎందుకు అనుకుని ఊరుకోవడం సహజంగా కనిపిస్తుంది. ఇక, చొరబడటం మాత్రమే కాదు ఒక వ్యక్తి వెంటపడటం, వెంబడించడం కూడా శిక్షార్హమైన నేరమే. తరచూ వెంటబడటం, ఎక్కడకు వెళ్లినా వెనకాలే వెళ్లడం

వంటివి చట్ట ప్రకారం స్టాకింగ్ అనే నేరం కిందకు వస్తాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనం ఇమిడి ఉన్న అంశాల్లో కొన్ని సార్లు మీడియా వెళ్లాల్సి రావచ్చు. అప్పుడు కూడా అది చట్ట వ్యతిరేకమే అయినప్పటికీ విస్తృతమైన ప్రజాప్రయోజనం ఉంది కాబట్టి దాన్ని వెలికితీయడానికి కాస్త రిస్క్ తీసుకోవడం అవసరం అనే వాదన చేయచ్చు. కానీ, అప్పుడు కూడా అది అంతగా ప్రజాప్రయోజనంతో ముడిపడింది అవ్వడం, అందులో కూడా వ్యక్తుల ప్రైవసీకి భంగకరం కాని రీతిలో వ్యవహరించడం లాంటి అంశాలు ముడిపడి ఉంటాయి. చీటికి మాటికీ ఎక్కడ పడితే అక్కడికి మైకులు తీసుకుని దూసుకువెళ్లే అధికారం సాధారణ ప్రజలకు ఎలా ఉండదో

మీడియాకు కూడా ఉండదు. దాదాపు పదేళ్ళ క్రితం చిరంజీవి ఇంట్లో ఒక ప్రైవేటు కార్యక్రమం జరిగినప్పుడు ఒక ఇంగ్లీషు పత్రిక ఫోటోగ్రాఫర్ గోడదూకి ఆ కార్యక్రమం లోపలికి వెళ్లారు. అప్పుడు అతనిపై పవన్

తెలంగాణ నార్కొటిక్స్ అధికారిని ఇంటర్వ్యూ ఇవ్వమంటూ ఒక మహిళా జర్నలిస్టు మీదమీదకు వెళ్లిన ఘటన కూడా ఇటువంటిదే. చిరంజీవి ఘటన సమయంలోనూ ప్రైవసీ అనే అంశం చర్చకు వచ్చింది. మీడియా కూడా తనకున్న పరిమితులు తెలుసుకోవాలి. అందరి ప్రైవసీని మీడియా గౌరవించాల్సిందే. దాన్ని ఉల్లంఘించే హక్కు లేదు. మీడియా కూడా తన పరిమితులు తెలుసుకుని, అక్కడ ఏం జరుగుతోందో చెప్పవచ్చు. రిపోర్ట్ చేయవచ్చు. కానీ ఆవేశపూరిత పరిస్థితులు కుటుంబంలో ఉన్నప్పుడు మధ్యలోకి వెళ్లకూడదు.

మీడియా ఆవేశంలో వెళ్లడం పొరబాటు అనిపిస్తుంది. కానీ దానికి ప్రతిగా భౌతిక దాడి చేయడం కూడా సరికాదు. కొందరు అవగాహన లేని మీడియా ప్రతినిధులు అత్యుత్సాహం చూపుతుంటారు. జర్నలిజంలో ఏబీసీడీలు, పాత్రికేయ విలువలు, ఏం చేయాలి, ఏం చేయకూడదు వంటివి తెలియని వారు మీడియాలోకి రావడం వల్ల కూడా సమస్య వస్తోంది.

గత కొన్ని రోజులుగా సినీ నటుడు మోహన్ బాబు ఆయన కుమారుడు మనోజ్‌కు మధ్య వివాదం

తలెత్తింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియా తీసుకుని ఆ ఇంటివద్దకు వెళ్లారు. అదే సమయంలో సెక్యూరిటీ మనోజ్ దంపతులను లోపలికి అనుమతించలేదు. ఈ క్రమంలోనే మనోజ్ గేటు బద్దలుకొట్టి ఇంట్లోకి వెళ్లారు. అక్కడే ఉన్న మోహన్‌బాబును ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. ఆయన ఆగ్రహాని గురయ్యారు. అతని

మైక్‌తోనే మీడియా ప్రతినిధిని కొట్టారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైన కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు మోహన్ బాబు. గురువారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది.అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఎవరి తప్పు ఎంత ఉన్నదో...న్యాయస్థానం ఏం చెబుతుందో చూడాలి. హైకోర్టు తీర్పు కోసం తెలుగు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు!

# భారత్‌కు ట్రంప్ బెదిరింపు!



**కా**బోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన ఎలా ఉండబోతోందో ఇప్పటికే ఒక అంచనా ఏర్పడింది. ఆయనలో బెధిరింపు దోరణి ఎక్కువగా కనిపిస్తోంది. అగ్రరాజ్య అధినేత అనే అహంకారం అది. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ ఓపెన్‌గా చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్యపోరును ప్రారంభించటమే కాదు, మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం(జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మనదేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరుదేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు.ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు,లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురుదాడికి దిగుతోంది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా? అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు, అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ 'అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్' అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు.అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు.మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగపరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు.ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండుదేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటివారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పదేండ్లలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్‌ఎఫ్‌ఏపి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేండ్ల కాలంలో 75శాతం తగ్గాయి, అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది .

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిల్లుట్ల శ్రీనివాస్ నియామకం



**కోదాడ డిసెంబర్ 21 క్రైమ్ మిర్రర్ :** గతంలో కోదాడ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన పిల్లుట్ల శ్రీనివాస్.....నియామక పత్రం అందజేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య...బీసీ కులాల హక్కుల కోసం కోదాడ పట్టణాన్ని వేదికగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన పిల్లుట్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిలుట్ల శ్రీనివాస్ ను నియమించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ..తనపై నమ్మకంతో రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని ఏండ్లుగా తన జీవితాన్ని బీసీ కులాల హక్కుల కోసం ఆర్ కృష్ణయ్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని,బీసీల సమస్యలపై ఆర్.కృష్ణయ్య పిలుపుతో ఏ ఉద్యమానికైనా సిద్ధంఅన్నారు.రాజ్యధికారంలో వాటా కన్నా చట్టసభల్లో బీసీలకు 50 శాతం ఇవ్వాలని, కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బదుగులకు 21 సీట్లు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామని పిల్లుట్ల శ్రీనివాస్ తెలిపారు.....

# నీటిపారుదల శాఖ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ సంబరాలు

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్ ):** నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ భద్రాచలం నందు సెమీ క్రిస్టమస్ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్ మరియు టిఎన్జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, అన్ని మతాలను సర్వ సమాన సౌభ్రతత్వంతోని అటు ప్రజలు, ఇటు ఉద్యోగస్తులు మెసులుకోవాలని తెలుపుతూ క్రిస్టమస్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు సాధిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశానికి మూలతత్వం అని, దాన్ని భారతీయ పౌరులుగా అందరూ అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి, గాంధీ, పాపారావు, శ్రీనివాస్, వెంకట నరసయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ప్రసాద్,శ్రీదేవి, లక్ష్మి, చంద్రలేఖ, నిఖిత, శాంత, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి ఆర్.ఎల్.డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల



వనపర్తి( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రం లో ఆదివారం రోజు నుండి నర్సింగాయపల్లె లో ఉన్నా డిగ్రీ కళాశాలలో స్వర్ణోత్సవవేడుకలను నిర్వహిస్తునమని స్వర్ణోత్సవ కమిటీ మీడియా తో తెలిపారు.కమిటీ గౌరవాధ్యక్షులు ప్రిన్సిపాల్ రఘునందన్, కన్వీనర్ జి శ్రీనివాసులు, కమిటీ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి, ఆహ్వాన కమిటీ సభ్యులు వాకిటి శ్రీధర్, కిరణ్ కుమార్ గులామ్ హుస్సేన్, మీడియా కోఆర్డినేటర్ ఎం బాలస్వామి లు కార్యక్రమం వివరాలను మీడియాకు తెలిపారు. ముఖ్యంగా ఈ కళాశాల ప్రారంభం 1974 నుండి నేటి వరకు పనిచేసిన అధ్యాపకులను, పనిచేసిన బోధనేతర సిబ్బందిని, చదివిన విద్యార్థులు అందర్నీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించామన్నారు. తాము చదివిన ఈ కళాశాల పలు అవసరాల కోసం సాయానికి ఎదురుచూస్తున్న తరుణంలో ఈ కళాశాల నుండి విద్యాబుద్ధులు నేర్చుకున్న తాము అందరం కలిసి కళాశాలకు గొప్ప వైభవం తీసుకువచ్చే ఉద్దేశంతో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వర్ణోత్సవాలను విజయవంతం చేసేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేసుకొని తాము ముందుకు వెళుతున్నామన్నారు. ఉదయం 9:00 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి 11 గంటలకు ఉదయం సెషన్ ముఖ్య అతిథులు హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రెగ్యులేటరీ చైర్మన్ డి నాగార్జున, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, పోలీస్ ఎస్పి రావుల గిరిధర్, పలువురు వైస్ ఛాన్సర్లు పాల్గొంటారని చెప్పారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో కూడా ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభించి ముఖ్య అతిథులు ఎంపీ డాక్టర్ మల్లు రవి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం డబ్బు విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని తమరుగా ఇస్తే పూర్తిగా ఎవరు ఎంత ఇచ్చిన స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ డబ్బులను స్వర్ణోత్సవ నిర్వహణ ఖర్చులకు ఎట్టి పరిస్థితుల్లో వాడమని, కేవలం కళాశాల అభివృద్ధి కోసం మాత్రమే వినియోగిస్తామని వివరించారు.ఆర్ ఎల్ డి కళాశాల స్థాపనలో ప్రధాన భూమిక పోషించిన మాజీ శాసనసభ్యులు ఎం జయరాములు, కళాశాల నెలకొల్పిన టైపు కృష్ణయ్య, కళాశాలను ప్రభుత్వ పరం చేసేందుకు విశేష కృషిచేసిన డాక్టర్ బాలకృష్ణయ్యల కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరిస్తామని తెలిపారు,



# దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 21(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ పర్వరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి పై,అదేవిధంగా దేవస్థాన కళ్యాణ కట్టలో పనిచేయుచున్న నాయి బ్రాహ్మణులను దేవస్థానం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ యాదగిరిగుట్ట నాయి బ్రాహ్మణుల సోదరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి సురేఖ కి వినతి పత్రం అందజేశారు.దేవస్థాన కళ్యాణకట్టలల్లో పనిచేయుచున్న 96 మందిలో,63మంది పురుషులు,,33 మంది మహిళలను ఆలయ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి. వారికి ఉచిత వైద్య సదుపాయాలు, ఆరోగ్య బీమా,జీవిత భీమా కల్పించాలని కోరారు.

# జర్నలిస్ట్ దయాకర్ నీ పరామర్శించిన టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 21(క్రైమ్ మిర్రర్):** భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దాత్రాక్ దయాకర్ ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు.విషయం తెలిసిన వెంటనే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తిపరంగా ప్రమాదానికి గురైనప్పుడు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని, జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని కేటాయించి సహాయ సహకారం అందించాలని,వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.వారితో పాటు జర్నలిస్ట్ లు సక్రు నాయక్, సత్యం, సుజావద్దీన్, వరుణ్,సిరిల్ తదితరులు పాల్గొన్నారు.





# ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన మర్రి నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్ భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మర్రి నరసింహా రెడ్డి అధ్యక్షతన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లా రెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, కందా జ్యోతి, ఎల్చల సుదర్శన్ రెడ్డి, తిరుపతి గిరిరాజ్, పెద్దబావి మోహన్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ ఎలైస్ రిబెక్, సంఘ సీఈఓ పిండి నారాయణ రెడ్డి, మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక, సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు. హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు. మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని, హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు. అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ల జిల్లా అధ్యక్షునిగా ఎం.డి ఇబ్రహీం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ తహసీల్దార్ల సంఘం (టీ జీ టీ ఏ) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా కల్వకుర్తి తహసీల్దార్ ఎండి ఇబ్రహీం ఎన్నికయ్యారు. నాగర్ కర్నూల్ లో శుక్రవారం నాడు రాష్ట్ర జేఏసి అధ్యక్షులు లచ్చిరెడ్డి సమక్షములో జరిగిన తహసీల్దార్ల సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా తబిత రాణి, అసోసియేట్ అధ్యక్షులుగా చంద్ర శేఖర్, వైస్ ప్రెసిడెంట్ గా కార్తీక్ కుమార్ తో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ఇబ్రహీంను పలువురు అభినందించారు.



# మాస్టర్ మైండ్స్ పాఠశాలలో గణిత దినోత్సవం





**కోదాడ డిసెంబర్ 21 క్రైమ్ మిర్రర్ :** స్థానిక మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఈరోజు గణిత దినోత్సవం ను నిర్వహించుకున్నారు. గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు చాలా బాగున్నాయి అని, ప్రతిభ అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ పీ కిరణ్ కుమార్ అన్నారు. గణిత పితామహుడు శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పై ఆసక్తి ఉంటే రాణింపు సులభమేనన్నారు. అన్నింటికంటే గణితమే సులభంగా నేర్చుకోవచ్చు అన్నారు ఎగ్జిబిషన్లో నమూనాలని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీవిద్య, ప్రమోద్, శ్రీనివాస్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించే దుస్థితి...

## గోతులమయంగా రోడ్లు... ప్రయాణిస్తు ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు...

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు





**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ ఏరియా లోని మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ కర్నూల్ రోడ్డుకు పరిస్థితి దయనీయంగా మారిపోయింది. ఈ దారిపై గుంతల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం తాజాగా జరిగిన ఘటనలో కాటన్ లోడ్ ఉన్న ఆటో రహదారి మీదున్న గుంతలను తప్పించుకోలేక పల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. క్రేన్ సాయంతో ఆటోను పైకి లేపారు. ఈ రహదారిపై ఇలాంటి ప్రమాదాలు వరుసగా జరుగుతున్నా అధికారులు సమస్యను పరిగణలోకి తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఒక వ్యక్తి తీవ్రమైన ప్రమాదానికి గురై మృత్యువుకు దగ్గరగా చేరాడన్నారు. రాత్రి సమయాల్లో వీధిదీపాలు లేకపోవడంతో ప్రమాదాలు మరింతగా పెరుగుతున్నాయని ప్రజలు, వాహనాదారులు, స్థానికులు వెల్లడిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈసమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రహదారిని సరిదిద్దాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. నిధుల లేమి అనే సాకుతో సమస్యను కొట్టివేస్తున్నట్లు ఈ విషయంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మత్తు పనులను ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన నవయువ యూత్ క్లబ్ ప్రతినిధులు...**

కాటేదాన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదని నవ యువ యూత్ క్లబ్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైయ్యాయన్నారు. ఇలా ప్రతి రోజు ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కానీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అథధికారులు స్పందించకపోవడం సోచనీయమన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్, కిషోర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 18వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

మిర్యాలగూడ : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నల్గొండ జిల్లా 18వ వార్షికోత్సవ మహాసభల కరపత్రాలను శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు బంధనకంటి ద్రోణాచారి అధ్యక్షత వహించారు.కరపత్రాలను సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్, మండల కార్యదర్శి మచ్చ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్, కార్యదర్శి రవికుమార్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..గ్రామీణ వైద్యులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తుండటాన్ని ప్రశంసించారు. వార్షికోత్సవ మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సభ్యులందరూ సేవా భావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వార్షికోత్సవాలు సభ్యుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడంతోపాటు, వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలు,సేవల మెరుగుదలకు ప్రోత్సహిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అంజయ్య,కరుణాకర్ రెడ్డి, గౌస్ పాషా, మస్తాన్,రమేష్ బాబు,దస్తగిరి, రాజేంద్రప్రసాద్, మచ్చ వేణుగోపాల్,నల్గొండ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ మ్యాచ్‌లో ఐ-కాంబాట్ స్పోర్ట్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన




**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన చీఫ్ మినిస్టర్స్ కప్ డిస్ట్రిక్ట్ కిక్ బాక్సింగ్ మ్యాచ్‌లో బేగంపేటలోని ఐ-కాంబాట్ స్పోర్ట్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. బాలికల-32 కేజీల విభాగంలో కుషీ దయాల్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. బాలికల-47 కేజీల విభాగంలో తనిష్క చంద్ బంగారు పతకం సాధించి విజేతగా నిలిచారు. బాలుర -63 కేజీల విభాగంలో అంగత్ రాజ్ అసాధారణమైన పట్టుదలతో స్వర్ణ పతకాన్ని సాధించారు. బాలికల విభాగంలో 37 కేజీల విభాగంలో జోనా నిత్య పోరాడి బంగారు పతకం సాధించారు. మ్యాచ్‌లోని అధికారులు అవినాష్ సింగ్, సురేష్ టోర్నమెంట్ విజయానికి సహకరించారు

# వంద శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ జరగాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర






**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. 100 శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ జరగాలన్నారు. ఈ సందర్భంగా శనివారం 7వ డివిజన్‌లోని పిఅండ్‌టి కాలనీ, 8వ డివిజన్‌లోని వ్యాలీ వ్యూ ఎంక్లేవ్, 9వ డివిజన్‌లోని భరత్‌నగర్ కాలనీలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు వేరు సేకరించాలన్నారు. ఎవరైనా ఆటో రిక్షా కార్మికులకు చెత్తను అందించకపోతే అధికారులకు, సిబ్బంది తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు లక్ష్మినారాయణ, సురేష్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.




# సీఎం కప్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో పతకాలు సాధించిన కాటేదాన్ స్పోర్ట్స్ కంప్లెక్స్ క్రీడాకారులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులు చిన్న నాటి నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోని రాణించాలని కోచ్ నర్సింగ్‌రావు మాస్టర్ అన్నారు. సీఎం కప్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో కాటేదాన్ స్పోర్ట్స్ కంప్లెక్స్‌కు చెందిన విద్యార్థులు పథకాలు సాధించారు. సరూన్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18వ తేదీన ఈ పోటీలు జరిగాయి. హారిక సిల్వర్‌మెడల్, హర్షిత సిల్వర్ మెడల్, పి.అఖిల్ బ్రౌంజ్ మెడల్స్ సాధించారన్నారు. ఈ సందర్భంగా శనివారం కాటేదాన్‌లోని స్పోర్ట్స్ కంప్లెక్స్‌లో క్రీడాకారులకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లోని పిఅండ్‌టి కాలనీ, 8వ డివిజన్‌లోని భవానీ కాలనీ, 18వ డివిజన్‌లోని అభ్యుదయనగర్ కాలనీలలో ఇందిరమ్మ ఇండ్లు సర్వే ప్రక్రియను అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రతి మతానికి చెందిన ప్రార్థనా మందిరాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలి...

## నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయి..

## మసీద్ లో 8 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన బాలానగర్ సీఐ నర్సింహా రాజు..

**బాలానగర్, డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ఇటీవల నిర్వహించిన ప్రార్థన మందిరాలలో సీసీటీవీల ప్రాముఖ్యత అవగాహనా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరధిలోని ఫిరోజ్ గూడలోని జామియా మసీద్ ఇ- అన్వర్జ్ఇస్లాం వారు సమాజ భద్రతలో భాగంగా 8 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం సీఐ నర్సింహా రాజు సెక్టార్ ఎస్ఐ సుభాష్ తోకలసి వాటిని ప్రారంభించి మసీద్ పెద్దలను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రార్థన మందిరాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం భద్రతను పెంచడమేనని తెలిపారు. ప్రార్థన మందిరాలు తరచుగా పెద్ద సమూహాలను ఆకర్షిస్తాయన్నారు. ముఖ్యంగా మతపరమైన పండుగల సమయంలో, ఇవి అధిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు కావునా భద్రత కీలకమని సూచించారు. అంతేకాక సమాజ భద్రతలో భాగంగా ప్రతి మతానికి చెందిన ప్రార్థనా మందిరాలలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, సుధాకర్ రెడ్డి, మసీద్ పెద్దలు ఏం.డి. బాషా, షార్ఫుద్దీన్, ఇలియాజ్, మాసూద్ అహ్మద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండగ సందర్భంగా అనాథ పిల్లలకు నెలసరి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




**కూకట్ పల్లి, డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ లోనీ "చీర్స్ చిల్డ్రన్ హోమ్ ఫౌండేషన్" లోనీ అనాథ పిల్లలకు క్రిస్మస్ పండగ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసి పిల్లల సమక్షంలో క్రిస్మస్ పండగ సందర్భంగా కేక్ కట్ చేసి వాళ్లతో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవిసింగ్ మాట్లాడుతూ అనాథ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం వీళ్ళతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అలాగే మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, శ్రీనివాస్ చారి, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**అర్హులైన భూమి ఉన్న వారికే రైతుభరోసా**

**సంక్రాంతి తరవాత రైతుభరోసా అమలు చేస్తాం**

**గతంలోల ఆగా రాళ్లూ రప్పలకు, రోడ్లకు ఇవ్వలేం**

**బిఆర్ఎస్ హయాంలో 22,600కోట్లు అనర్హులకు చెల్లింపు**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రైతులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన రైతులందరికీ భరోసా కల్పిస్తామని ప్రకటించారు. రైతు భరోసా అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతు భరోసా అంశంపై అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉందన్నారు. భూమి చుట్టూనే రైతు జీవితం, వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. భూమినే నమ్ముకుని.. భూమినే అమ్మగా భావించి జీవనాధారం సాగిస్తున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడి సాయం కింద రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రైతు భరోసా తెస్తున్నామన్నారు. గత ప్రభుత్వం.. బీఆర్ఎస్ పార్టీ హయాంలో... సాగులో లేని భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, జాతీయ రహదారుల కింద పోయిన భూములు.. పరిశ్రమల్లోని భూములు ఇలాంటి వాటన్నింటికీ రైతు బంధు కింద.. అనర్హులకు కూడా డబ్బులు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో 72 వేల కోట్లు రైతు బంధు కింద చెల్లిస్తే.. అందులో 22 వేల 606 కోట్ల రూపాయలు అనర్హులకే చెల్లించారన్నారు. ఈ 22 వేల 606 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ పార్టీ నేతలు దోచుకున్నారన్నారు. ఇలాంటి తప్పిదాలు అన్నింటినీ సవరించి.. కొత్త విధానాలు రూపొందించి.. అర్హులకే రైతు బంధు సాయం అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత.. 2025 జనవరి నెలలో కొత్త విధివిధానాలతో రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. హైదరాబాద్ లో అసలు వ్యవసాయమే లేదని.. ఇలాంటి హైదరాబాద్ సిటీలోనూ రైతు బంధు కింద డబ్బులు దోచుకుని తిన్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు.'రైతు సమాజాన్ని ఆదుకునేందుకు మా ప్రభుత్వం ముందు ఉంటుంది. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. సాగులో లేని భూములకూ రైతుబంధు ఇచ్చారు. దీని ద్వారా రూ.22,600 కోట్ల ఆయాచిత లబ్ది చేకూర్చారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు. రాళ్లకు, గుట్టలకూ రైతుబంధు ఇద్దామా..?' అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రైతు భరోసా అమలు చేయడానికి సభ్యులంతా సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.'జమీందార్లు, భూస్వాములకు రైతు బంధు ఇవ్వాలా..? మీరు ఇచ్చారు కాబట్టి.. మమ్మల్నీ రాళ్లు, గుట్టలకు రైతు బంధు ఇవ్వాలంటున్నారు. భారాసను ఆదర్శంగా తీసుకోవాలని అంటున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుంటే మేం కూడా ప్రతిపక్షంలోనే ఉండేవాళ్లం. 2023లో అధికారం.. 2024లో డిపాజిట్లు కోల్పోయిన మీరు మాకు ఆదర్శం కాదు. నిజమైన లబ్దిదారులెవరికీ అన్యాయం జరగకూడదు' అని సీఎం అన్నారు.'రైతుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో ఉంది. తెలంగాణ రెండో స్థానంలో ఉంది. భారాస పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు తగ్గించామని చెబుతున్నారు. అబద్ధాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు. ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు' అని సీఎం ఎద్దేవా చేశారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసా పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రూ. 72 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే, ఈ పథకంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కొనసాగించారు. కేసీఆర్ అనుభవం, నాయకత్వాన్ని మేము అంగీకరిస్తున్నాం. కానీ, కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకోవాలని.. కేవలం గొప్పగా మాట్లాడటం కాదు, పేద రైతు వరకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో రైతుల రుణమాఫీ చేయడం విధానాన్ని తెలిపారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు. ఆ తరువాత స్విస్ బ్యాంకులోని బిల్లులపై విమర్శలు గుప్పించిన ఆయన, రాజకీయ నాయకులు స్విస్ బ్యాంకుకు కూడా అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారు. 8 వేల కోట్లు కూడా లేవని కేసీఆర్ సభలోనే చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చివరగా, తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై కూడా మాట్లాడారు. రూ. 72 వేల కోట్లు అప్పులు చేసిన 16 మంది ముఖ్యమంత్రులు వాటి మీద పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.

## పేకాట స్తవరంపై దాడి,నలుగురి అరెస్ట్

**నిజంసాగర్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు,నిజంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు.శనివారం సాయంత్రం గ్రామంలోని స్మశాన వాటిక ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహించామని,ఈ దాడుల్లో నలుగురిని అరెస్టు చేసి వారివద్ద నుండి సుమారు రూ.11,540 నగదు,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

## రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం..!

**విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు.**

**మీడియా లేకపోతే మీరు ఉన్నది,ప్రజలకు ఏలా తెలుస్తుంది**



**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ :** డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటారు.సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని,రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.తమ ప్రచారానికి ఫ్రీగా సేవలు సేస్తు,సంవత్సరమంతా జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు.అభివృద్ధి కార్యక్రమాలు,శంకుస్థాపనలు,ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది.కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే,నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని రేపు రా మాపురా అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.నిర్లక్ష్యపు ధోరణి రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు.కానీ,విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం,సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు.మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ,ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే,రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది.సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా,నాయకులు తీరును మార్చుకోవాలి రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే,అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది.మీరెందుకు ఉన్నారు మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది.జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం,వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత,మీడియా లేకపోతే,మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది,మీ నిర్ణయాలను గౌరవించే ముందు,మీ వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.



## మిర్యాలగూడ పోలీస్ స్టేషన్‌లో ఐజీ పర్యటన

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** యాదాద్రి మల్టీజోన్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సత్యనారాయణ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు ఆయనకు ఘనస్వాగతం పలికారు. సాయుధ పోలీసు దళం, రూరల్ పోలీసులు వందన సమర్పణ చేశారు.పోలీస్ విధుల్లో చేరిన కొత్త కానిస్టేబుళ్ల విద్యార్హతలను అడిగి తెలుసుకున్నారు. వారిలో కొందరు ఎల్‌ఎల్‌ఎం, బీటెక్, ఎంటెక్, బీఎస్సీ, పీజీ, డిగ్రీ, బీఈడీ వంటి చదువులు పూర్తిచేసినవారుగా తెలిపారు. సమర్థవంతంగా పని చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కొత్తగా చేరిన పోలీసు సిబ్బందిని ప్రోత్సహించారు.అనంతరం కానిస్టేబుళ్లకు పంపిణీ చేసిన యూనిఫాంలు, చలికోట్లు, బూట్లు, సాక్స్, మ్యాట్‌లు వంటి సరఫరాలను పరిశీలించారు. వీటిని ఉపయోగిస్తున్నారా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రాత్రి గస్తీ సమయంలో కోటు ధరించాలని సూచించారు.తరువాత ఆయన వాడపల్లి పోలీస్ స్టేషన్, ఇరు రాష్ట్రాల చెక్ పోస్టులను తనిఖీ చేసి పనితీరును మెరుగుపరచడానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కె. వీరబాబు, కోట కరుణాకర్, ఎస్ఐలు పి.లోకేష్, కృష్ణయ్య, శేఖర్, ఏఎస్ఐ ఉమాపతి పాల్గొన్నారు.



# రైతులపై మొసలి కన్నీళ్లు ఆపాలి

**నిజంగానే వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి**

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ పాయల శంకర్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అంటే ఏమనుకుంటున్నావ్ కేటీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గురించి మాట్లాడితే ఏమైందో తెలుసు కదా? అని వార్నింగ్ ఇచ్చారు. రైతు భరోసా చర్చలో బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. కో-ఆపరేటివ్ బ్యాంకులలో 65 నుంచి 70శాతం రుణమాఫి కాలేదన్నారు. రెండు లక్షల రుణమాఫి ఎప్పటి వరకు పూర్తి చేస్తుందీ స్పష్టం చేయాలన్నారు. రైతుల కాంగ్రెస్ పార్టీని నమ్మారు కాబట్టి అధికారం కట్టబెట్టారన్నారు. పది ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వనంటే బాధేస్తుందన్నారు. 25 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతులు ఎక్కువగా ఉండరని తెలిపారు. నాయకులకు ఫామ్ హౌస్ లు ఉన్నాయన్నారు. చివరకు బీజేపీ వాళ్లు కూడా మాట్లాడుతున్నారని కేటీఆర్ అంటున్నారు. ఉమ్మడి పది జిల్లాలను పాలించిన మీకే అంత ఉంటే 750 జిల్లాలను పాలిస్తున్న మాకెంత ఉండాలి అని ప్రశ్నించారు. సభలో చిన్నచూపు చూసి మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాటలు 2014కంటే ముందు ఈ రాష్ట్రంలో వ్యవసాయం, రైతులు లేనట్లుందన్నారు. భూమి శిస్తు మీదనే ఆధారపడి ఆ నాడు పాలన సాగేదన్నారు. రైతులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తాము చేసినం అంటే తాము చేసినమని చెప్పుకుంటున్నాయని తెలిపారు. రైతులకు కేంద్రం ఇచ్చిన సహాయాన్ని గత ప్రభుత్వం చెప్పలేదని అన్నారు. తెలంగాణలో కోటి ఇరువై లక్షల పత్తి కేంద్రం కొనుగోలు చేయకపోతే వేలాది మంది రైతులు ఇబ్బంది పడేవారన్నారు. రూ.8 లక్షల 50వేల సోయాబిన్ ను కేంద్రమే కొంటుందని తెలిపారు. జనవరిలో రైతు భరోసా ఇస్తామనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు ఉంది సంతోషం అన్నారు. హోటల్ లో టిఫిన్ చేస్తే టిప్పు ఇస్తాం.. రైతు పండించిన టమాటా కిలో పదిహేను అంటే పదికి ఇవ్వమని అడుగుతున్నామన్నారు. రైతులను అవమానిస్తున్నామన్నారు. రైతు బిడ్డలకు కార్పొరేట్ విద్యా సంస్థల్లో 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో రైతులకు 90శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఆరోగ్య శ్రీ అంటే కార్పొరేట్ ఆసుపత్రులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేయండి అన్నారు. వర్షాకాలం లో పొలాలకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ పొలాలకు రోడ్లు వేసేందుకు వచ్చే బ్జడెట్ లో నిధులు కేటాయించాలని తెలిపారు. పది లక్షలతో రైతులు ఇళ్లు కట్టుకుంటామంటే బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చే అవకాశం లేకుండా చూడాలన్నారు. జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగాన్నీ అనుసంధానం చేయాలన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే ప్రభుత్వానికీ భారం తగ్గుతుం దన్నారు. పాతతరం విత్తనాల చట్టాన్ని మార్చాలన్నారు. నకిలీ విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేసిన వాళ్లు కనీసం 90రోజులు జైలు నుండి బయటకు రావద్దని తెలిపారు. ప్రపంచంతో రైతు పోటీ పడేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎన్ని సబ్సిడీలు, రుణమాఫీలు ఇచ్చిన రైతులు బాగపడ్డారు అన్నారు. సభా సమయాన్ని వృథా చెస్తున్నారు తప్పైతే సలహాలు, సూచనలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు వ్యవసాయ పని ముట్లు అవసరం అన్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపి మహిళ మరణానికి కారణమైన వ్యక్తికి పదేళ్ల జైలు శిక్ష, పదివేల జరిమానా

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఓ మహిళ మరణానికి కారణమైన వ్యక్తికి శనివారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కోర్టు పదేళ్ల జైలు శిక్ష, పది వేల జరిమాన విధించింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం 2021లో చేవెళ్ల మండల కందవాడ గ్రామ వాసులు ఫిరంగి లక్ష్మి రవి భార్యాభర్తలు శంకర్‌పల్లి ఆస్పత్రికి వచ్చారు. ఇంటికి తిరుగు ప్రయాణంలో రామంతపూర్ క్రాస్ రోడ్ వద్ద నవాబుపేట మండలం మాదారం గ్రామానికి చెందిన కావలి అనిల్ కుమార్ (24) మద్యం మత్తులో వాహనం నడిపి ఎదురుగా భార్యా భర్తలు వస్తున్న బైక్ ను ఢీకొట్టగా లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. కేసు దర్యాప్తులో భాగంగా తొమ్మిదవ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హరీష నిందితుడికి కఠిన కారాగార శిక్ష విధించింది. విచారణ జరిపి దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని సిఐ అభినందించి రివార్డు ప్రకటించారు. ఎవరైనా మద్యం సేవించి మద్యం మత్తులో వాహనాలు నడిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.






# ఐటీ కారిడార్ లో భారీ అగ్ని ప్రమాదం..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి రాయదుర్గం ఐటీ కారిడార్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది శనివారం ఉదయం 6.5గంటల ప్రాంతంలో సత్వ ఎలిక్సిర్ భనంలో మంటలు చెలరేగాయి. ఇనార్బిట్ మాల్ ఎదురుగా చుట్టూ సాఫ్ట్ వేర్ పరిశ్రమలు.మధ్యలో డిస్టిక్ 150 పేరుతో సత్వ భవనం లో హెూటల్ నిర్వహిస్తున్నారు.అర్ధరాత్రి వరకు ఓ ప్రైవేట్ పార్టీ జరిగింది. మద్యం సేవిస్తూ సుమారు 80 మంది వరకు ఉన్నారు.ఆ సమయంలో పేలుడు సంభవించి ఉంటే భారీగా ప్రాణనష్టం జరిగి ఉండేది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు.ఆరు అంతస్తుల భవనంలోనీ నాలుగో అంతస్థులో మంటలు చెలరేగాయి.సిలిండర్ పేలడంతోనే మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది.చుట్టూ ఐటీ పరిశ్రమలు నిర్వహిస్తున్న ఈ ప్రాంతంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీపంలో ఉన్న ఐటీ ఉద్యోగులు ప్రాణభయంతో పరుగులు తీశారు.అయితే సమీపంలో ఉన్నా పరిశ్రమలో ఇద్దరు ఉద్యోగులకు గాయాలయ్యాయి.ఈ ఘటన రాయిదుర్గం పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగింది.సత్వ.భవనం లో డిస్ట్రిక్ట్ 15 హెూటల్ సిలిండర్ పేలి ఒక్కసారి గా పేలుడు సంబవించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.సమీపంలో ఉన్న భవనం లో ఉన్న సిబ్బంది అందరూ ఒకసారి గా రోడ్డు పై పరుగులు తీశారు.సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు ఉదయం6.15 గంటలకు ఈ ప్రమాదం సభవించినట్లు గా తెలుస్తుంది. బిల్డింగ్ అద్దాలు పగిలి రోడ్డు పై పడ్డాయి.4 ఫైర్ ఇంజిన్ లతో మంటలను అదుపు చేశారు పక్కన ఉన్న బిల్డింగ్ లోని అద్దాలు పగిలి పోవడం .



సత్వా ఎలిక్సర్ భవనంలోని నాలుగో అంతస్తులో అగ్ని ప్రమాదం సంభవించగా సమీపంలోని పరిశ్రమల ఉద్యోగులు ఉలిక్కిపడ్డారు.భారీ శబ్దాలతో మంటలుసమీపంలోని సాఫ్ట్ వేర్ పరిశ్రమల అద్దాలు పగిలి రోడ్లపై గాజు పెంకులు చెల్లాచెదురుగా పడ్డాయి.భవనాల అద్దాలు పగిలి భారీ ఆస్తి నష్టం సంభవించింది.శనివారం ఉదయం ప్రమాదం జరగడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.



## తెలంగాణ స్టేట్ లెవల్ సెలక్షన్స్ కోసం జరిగే పోటీలకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ఆహ్వానం

**గండిపేట్(క్రైం మిర్రర్):** కాటేదాన్( ఇండోర్ స్టేడియం) స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరగబొయే తెలంగాణ స్టేట్ లెవల్ సెలెక్షన్స్ కోసం జరగబోయే పోటీలకు ముఖ్య అతిధిగా హాజరుకావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను సభ్యులు శనివారం కలిసి ఆహ్వానించారు. ఈ నెల 22వ తేదీన స్పోర్ట్స్ కంప్లెక్స్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రంగారెడ్డి కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, కోచ్ ఎం.నర్సింగ్‌రావు, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సానేం జీవన్‌గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, కోచ్ ఉమ్మాల్, రామాంజనేయులు, బస శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని ఐసిఏఆర్%-%ఎన్ఏఏఆర్ఎం డాక్టర్ లక్ష్మణ్ ఆహిరే, డాక్టర్ వెంకటకుమార్ మార్గదర్శకంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత శ్రమదాన్ చేపట్టరు. ఈ శ్రమదాన్ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొని ప్రతి వారం కనీసం రెండు గంటల పాటు ఈ సామాజిక కార్యక్రమంలో పాల్గొనాలని, సమాజాన్ని చైతన్య పరచడానికి శుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌కు మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు చేయించిన గోకరి సురేష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** కస్తూర్భా గాంధీ హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు బాధ్యతగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. దర్గాఖలీజ్ ఖాన్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌కు తన సొంత నిధులతో పెయింట్, మరమ్మత్తు పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్భా గాంధీ హాస్టల్‌లో కొన్ని సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదురైయ్యాయన్నారు. వీటిని గుర్తించి తాము మరమ్మత్తు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అలాగే హాస్టల్‌కు మొత్తం కొత్త రంగులు వేయించామన్నారు. దీంతో విద్యార్థులకు మరింత సౌకర్యవంతంగా మారుతుందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు కాంగ్రెస్ ఏఎన్ఎంలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### శివరాంపల్లి చౌరస్తాలో రాస్తారోకో, ధర్నా నిర్వహించిన ఏఎన్ఎంలు, సిపిఎం, సీఐటీయూ నాయకులు.

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి.ఎం.కురుమయ్య, సిఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్‌లు డిమాండ్ చేశారు. ఏఎన్ఎం 48 గంటల ధర్నాను శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 294 వద్ద రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి ఏఎన్ఎం సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. అనేకమార్లు ధర్నాలు పోరాటాలు చేస్తున్న సందర్భంలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలియజేసి మా ప్రభుత్వం వస్తే మేము తప్పకుండా ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అనేక ధర్నాలలో మాట్లాడడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మ్యానిఫెస్టోలో ఏఎన్ఎంలకు ఎలాంటి రాత పరీక్ష లేకుంగా రెగ్యులర్ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు రాత పరీక్ష రాయాలని మళ్లీ మాట మార్చడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోని ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులరేషన్ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిఎంహెచ్‌వో ఆఫీసుల ముందు నిరసన 48 గంటలు చేస్తామన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఈ 48 గంటల నిరసన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇవ్వడం జరుగుతోందని జేఏసీ ఆధ్వర్యంలో వెంటనే పరిష్కరించని ఎడల రాబోయే రోజుల్లో మళ్లీ ఎలాంటి పోరాటాలు చేయాలని జేఏసీ నిర్ణయం వరకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి డి.వెంకటయ్య, కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా కోశాధికారి భాస్కర్, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ఎంసీ ప్లాంట్ శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా

### రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): ఆర్ఎంసి ప్లాంట్ కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించామని ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ మై హెూమ్ అవతార్, హాల్ మార్క్ విసినియా సభ్యులు శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ను కలిశారు. ఎప్పటి నుంచో ప్రజలను పట్టిపీడిస్తున్న ఆర్ఎంసీ ప్లాంట్ని శాశ్వతంగా తొలగించే కార్యక్రమాన్ని తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ద్వారా కోరారు. ఆయన వెంటనే పీసీపీ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను వివరించి చర్యలు తీసుకోవాలని ఆదేశవించారు. ప్రజలు ఎంతో ఇబ్బందులు పడటం చివరికి మై హెూమ్ అవతార్ జంక్షన్లో నిరసన కార్యక్రమం చేసిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. వెంటనే పీసీబీ అధికారులు చర్యలు తీసుకోని క్లోజ్ చేసేందుకు ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపతే తానే స్వయంగా ప్రజలతో వచ్చి వారి సమస్యకు మద్దతుగా పోరాడుతానని హెచ్చరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నరసింహ, శ్రావణ్, శ్రీరాములు, నాయకులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రేతల ఆగడాలను అరికట్టాలి


### ప్రశ్నించే వారిపై దాడులకు దిగుతున్న వైన్యం.

### ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక చోరవ తీసుకోవాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** గంజాయి విక్రేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోని అమాయక ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి.ఎం.కురుమయ్య కోరారు. ఈ మేరకు ఎక్సైజ్ సీఐని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్, కాటేదాన్, పద్మశాలిపురం, బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్, శ్రీరామ్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల కాలంలో ఎర్రబోడలో ఒక కారు యజమాని ప్రశ్నించినందుకు కారుపై దాడి చేయడం జరిగిన ఘటన తెలిసిందే అన్నారు. అలాగే ఒక హెయిర్ కట్టింగ్ షాపులో వారు ప్రశ్నిస్తే వారిపై దాడి చేయడం జరిగిందన్నారు. అతి చిన్న వయస్సు చదువుకోని ఆటలాడే వయస్సులో పిల్లలు మత్తుకు బానిసలై చెడిపోతున్నారన్నారు. మిడిల్ క్లాస్ బస్సులలో రోజు వారి పనులు చేసుకోని ఉదయం, సాయంత్రం వచ్చి పోతున్న మహిళా కార్మికులు, చిరు వ్యాపారుల పైన ఇలాంటి ఆకతాయిలు దాడులు చేస్తున్నారన్నారు. కవెంటనే వీటిపైన చర్యలు తీసుకోని గంజాయి లాంటి మత్తు పదార్థాలు అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, రాజేంద్రనగర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బచ్చలకూర స్వామి, బి.వెంకటయ్య, మన్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి నియోజకవర్గ క్రిస్మస్ సెలబ్రేషన్...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీసీఓసి కమిటీ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ లత, ఆర్డీవో మధుసూదన్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ కృష్ణ చైతన్య, గొల్లపల్లి మండల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ హాజరై వచ్చిన ధర్మపురి నియోజకవర్గ క్రైస్తవ సోదరి సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సిసిఓసి కమిటీ సభ్యులు, రెవరెండ్. ఈ. శ్రీనివాస్, రెవరెండ్.యం. మహేష్, రెవరెండ్. ఏ. డేవిడ్, రెవరెండ్. బి. యోహాను, రెవరెండ్. జి. మధు. రెవరెండ్. జి. సామ్యూల్. రెవరెండ్. బి.సుధాకర్. పాస్టర్ .బి.మోహన్, పాస్టర్. జి. లాజరు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్‌కు సీఎం చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ శుభాకాంక్షలు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షనేత, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా, దీర్ఘాయుషుతో ఉండాలని కోరుకుంటున్నట్లు ట్విటర్‌లో పోస్టు చేశారు. అదేవిధంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుషు ఇవ్వాలని, ప్రజాసేవలో సుదీర్ఘకాలం ఉండాలని ఆకాంక్షించారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్

### కేజ్రీని విచారించేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీని విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో డిసెంబర్ 5న మాజీ సీఎంను విచారించేందుకు ఈడీ అనుమతి కోరగా.. అందుకు ఎల్జీ తాజాగా పర్మిషన్ ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసినట్లు సదరు వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆయనను అరెస్టు



చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మే 10 నుంచి జూన్ 1 వరకు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరైంది. జూన్ 2న ఆయన మళ్లీ జైలులో లొంగిపోగా, జూన్ 20న ట్రయల్ కోర్టులో బెయిల్ దక్కింది. బెయిల్‌ను ఈడీ సవాల్ చేయడంతో జూన్ 25న హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. జూన్ 26న ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. జులై 12న ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ అప్పటికే అరెస్టు చేయడం వల్ల ఆయన జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఇక సెప్టెంబర్ 13న సీబీఐ కేసులోనూ కేజ్రీకి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ దక్కడంతో ఆరునెలల పాటు జైలుజీవితం గడిపిన ఆయన చివరికి సెప్టెంబర్ 14వ తేదీన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులోనే ఈడీ మరోసారి కేజ్రీవాల్‌ను విచారించేందుకు సిద్ధమవుతోంది.

## విశాఖలో బాలికల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఒడిస్సా నుంచి అక్రమంగా బాలికలను రవాణా చేస్తున్న 11 మందిని విశాఖ రైల్వే పోలీసులు కాపాడారు. శనివారం ఉదయం కిరండో నుంచి విశాఖకు వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలులో ఇద్దరు మేజర్లు సహా 11 మంది బాలికలను అనుమానస్పదంగా గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. రవి అనే నిందితుడు నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి బాలికలను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దర్యాప్తులో బాలికలను ఒడిస్సాలోని నవరంగ్‌పూర్ ప్రాంతానికి చెందిన చిన్నారులుగా గుర్తించారు. పూర్తిస్థాయి దర్యాప్తు కోసం విశాఖ రైల్వే పోలీసులు కేసును ఒడిస్సా పోలీసులకు అప్పగించారు.

## జగన్ కటౌట్ చూసినా బయపడుతున్న కూటమి నాయకులు

### ఈవీఎంల వల్లే కూటమి గెలుపు : మాజీ మంత్రి రోజా



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఇన్నాళ్లూ జగన్‌మోహన్ రెడ్డిని చూస్తే భయపడ్డారు.. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి కటౌట్ చూసినా కూడా కూటమి నాయకులకు భయం పట్టుకుంటుందని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. అధికారులను అడ్డం పెట్టుకుని మరీ జగన్ బర్త్ డే వేడుకలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. తిరుపతి నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. ఈవీంఎలను మేనేజ్ చేయడం వల్లే కూటమి నేతలు గెలిచారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై నెల రోజుల్లోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని రోజా ఆరోపించారు. జగన్ అన్న నాయకత్వంలో ఆయనకు తోడుగా, అండగా ప్రజల పక్షాన పోరాటం చేద్దామని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని అన్నారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడు అవుతారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.తనపై కూటమి నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణలపైనా రోజా స్పందించారు. తాను అవినీతి చేసినట్లు నిరూపించాలని కూటమి నాయకులకు సవాలు విసిరారు. ఫైల్స్ అన్నీ మీ దగ్గరే ఉన్నాయి కదా.. నేను చేసిన తప్పు ఏంటో నిరూపించండని అన్నారు. వైసీపీ నాయకుల ఆస్తులను కూలదోచినా, వేధించినా.. వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు.

## ఎక్సైజ్ పాలసీలో కొత్త ట్విస్ట్

### కేజ్రీవాల్ విచారణకు ఇడికి గవర్నర్‌కు అనుమతి

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను విచారించడానికి ఇడి కి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులో కేజీవ్రాల్ విచారణకు అనుమతించాలని డిసెంబర్ 5న ఇడి గవర్నర్‌ని కోరింది. తాజాగా శనివారం గవర్నర్ సక్సేనా ఇడికి అనుమతిని మంజూరు చేశారు. ఃగా, లిక్కర్ పాలసీలో ఆప్ నేతలు అవినీతికి పాల్పడ్డారని బిజెపి నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్, ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు జైలుకి వెళ్లారు. తిరిగి బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో కేజీవ్రాల్, సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానమివ్వడానికి ఇడికి ఢిల్లీ హైకోర్టు శుక్రవారం అదనపు సమయం ఇచ్చింది.

## ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి నియమితులు అయ్యారు. ఆయనను నియమించినట్లు విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం వరంగల్ నిట్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా ప్రొఫెసర్ మధుమూర్తి ఉన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఉన్నత విద్యామండలికి ఛైర్మన్‌గా నియమించింది.

## ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

### బీజేపీలోకి కీలక నేతలు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ ఎన్నికల ముందు దేశ రాజధాని ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలు బల్బీర్ సింగ్, సుఖ్‌బీర్ దలాల్ రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ, పార్టీ జనరల్ సెక్రెటరీ ఆశీశ్ సూద్, కేంద్ర మంత్రి హర్ష మల్హోత్ర సమక్షంలో ఆ ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బల్బీర్ సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. బీజేపీ ప్రభుత్వం తన సూచనను పరిగణలోకి తీసుకోవడం లేదని, ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్‌లను నియమించడం లేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పనీ సరిగా చేయడం లేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. కాగా, ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి, మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి, గోపాల్ రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలో దిగనున్నారు.

## మహిళలకు ఉచిత బస్సు పథకంపై కసరత్తు

### పథకంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

### ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒకటి. దాంతో ఈ స్కీమ్ అమలు ఎప్పుడెప్పుడా అని మహిళలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ పథకానికి సంబంధించి రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుతెన్నుల పరిశీలనకై ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు మంత్రులతో ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, మహిళా-శిశు సంక్షేమ, హోం శాఖల మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకం ఎలా అమలు అవుతోంది, అక్కడి విధివిధానాలు, ఏపీలో ఎలా అమలు చేస్తే బాగుంటుంది తదితర విషయాలపై మంత్రుల కమిటీ వీలైనంత త్వరగా నివేదికను, సూచనలను ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ఏపీలో ఈ పథకం అమలు కానుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో కొంత ఆలస్యమైనా, సమగ్ర విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరంలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నట్లు, మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. దీంతో అధికారులు సమగ్ర నివేదికను రూపొందించారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం అమలు కోసం.. అదనంగా 2 వేల బస్సులు, 3 వేల 500 మంది డ్రైవర్లు అవసరమని.. అధికారుల కమిటీ నివేదికలో పేర్కొంది. ప్రతి నెలా ఆర్టీసీ 250 నుంచి 260 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సేవలు ప్రారంభించేందుకు రంగం సిద్ధం అవుతోందని.. టీడీపీ నేతలు చాలా రోజులుగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ముఖ్యమైన హామీలలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కూడా ఒకటి. దీనిపై ప్రకటన ఎప్పుడు వస్తుందా అని మహిళలు, యువతులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## రాబిన్ ఊతప్పకు అరెస్ట్ వారెంట్

### పీఎఫ్ అంశంపై మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు



**బెంగుళూరు, (క్రైమ్ మిర్రర్):** మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు. దాంట్లో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## యూజీసీ నెట్ పరీక్షల తేదీలు మార్పు

### జనవరి 3నుడి పరీక్షలు

### రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు

### 85 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు

### కొత్త షెడ్యూల్ ను వెల్లడించిన యూజీసీ



**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ అవార్డు, పీహెచ్‌డీ ప్రవేశాలకు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడేందుకు అర్హత సాధించే యూజీసీ నెట్ పరీక్షకు దేశ వ్యాప్తంగా యమ డిమాండ్ ఇంటుంది. అందుకే ప్రతీయేట ఈ పరీక్షను రెండు సార్లు యూజీసీ నిర్వహిస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ సెషన్ కు సంబంధించి పరీక్షల తేదీలను ఇప్పటికే యూజీసీ ప్రకటించింది. అయితే ఈ తేదీల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి.. ఈ మేరకు మారిన పరీక్ష తేదీలతోపాటు పరీక్షల షెడ్యూల్‌ను యూజీసీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ అవార్డు, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఈ పరీక్షలో అర్హత సాధించడం తప్పనిసరి. అందుకే యేటా రెండు సార్లు యూజీసీ నెట్ పరీక్షలు నిర్వహిస్తుంది. తాజా షెడ్యూల్ ప్రకారం జనవరి 3, 6, 7, 8, 9, 10, 15, 16 తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు యూజీసీ వెల్లడించింది. మొత్తం 85 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనుంది. కాగా యూజీసీ నెట్ డిసెంబర్ 2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. త్వరలోనే అడ్మిట్ కార్డులను యూజీసీ విడుదల చేయనుంది. కాగా యూజీసీ- నెట్ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుంది. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్లకు ఉంటుంది. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మాత్రమే ఉంటాయి. పేపర్ 1లో 50 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు కేటాయిస్తారు. మొత్తం 100 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. పేపర్ 2లో 100 ప్రశ్నలు 200 మార్కులకు ఉంటుంది. పరీక్ష 3 గంటల వ్యవధిలో ఉంటుంది. పేపర్-1లో రీజనింగ్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, డైరెర్జంట్ థింకింగ్, జనరల్ అవేర్‌నెస్ వంటి అంశాలపై ప్రశ్నలు వస్తాయి. ఇక పేపర్ 2లో అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్ట్ ఆధారంగా ప్రశ్నలు వస్తాయి. లాంగ్వేజెస్ సబ్జెక్టులు మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మీడియంలలో మాత్రమే ఉంటుంది.

## కార్గిల్‌లో చొరబాట్లు గుర్తించిన గొర్రెల కాపరి

### పాక్ సైన్యానికి గుర్తించి ఆర్టీకి ఉప్పందించిన దేశభక్తుడు

### హఠాన్మరణం చెందిన తాషి నామ్‌గ్యాల్

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** కార్గిల్ యుద్దానికి కారణమైన పాక్ చొరబాట్లను గుర్తించిన ఓ సామాన్య గొర్రెల కాపరి మృతి చెందాడు. సరిగ్గా పాతికేళ్ల క్రితం భారత్, పాకిస్థాన్ మధ్య భీకర యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. 1999లో జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్ ఆక్రమణ కోసం పాక్ పన్నిన కుట్రను భారత సైన్యం భగ్నం చేసింది. మన దేశంలోకి చొచ్చుకొచ్చిన పాక్ బలగాలను చిత్తుగా ఓడించి తరిమికొట్టింది. ఈ యుద్ధంలో శత్రువుల చొరబాటును ముందుగా పసిగట్టి మన జవాన్లను అప్రమత్తం చేసిన సామాన్య గొర్రెల కాపారి తాషి నామ్‌గ్యాల్ కన్నుమూశారు. ఈ విషయాన్ని లేహ్‌లోని ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ వెల్లడించింది. 58 ఏళ్ల తాషి నామ్‌గ్యాల్ లద్దాఖ్‌లోని ఆర్యన్ వ్యాలీలో హఠాన్మరణం చెందినట్లు తెలిపింది. ఆయన మృతికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఏడాది ఆరంభంలో కార్గిల్ విజయ్ దివస్‌కు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ద్రాస్‌లో నిర్వహించిన వేడుకలకు తాషి హాజరయ్యారు. ఆయన మృతిపై సైన్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఓ దేశ భక్తుడిని కోల్పోయాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. 1999 ఆపరేషన్ విజయ్ సమయంలో ఆయన అందించిన సహకారం చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంటుంది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం' అని ÷ర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 1999 మే 3వ తేదీన తాషి నామ్‌గ్యాల్ గొర్రెలు కాస్తుండగా ఓ గొర్రె తప్పిపోయింది. దాన్ని వెతుక్కుంటూ వెళ్లగా బటాలిక్ పర్వత ప్రాంతాల్లో చొరబాటుదారులు కన్పించారు. దీంతో వెంటనే ఆయన భారత సైన్యానికి ఉప్పందించారు. దీంతో అసలు వాళ్ళెవరో తెలుసుకొనేందుకు భారత్ సైన్యం కెప్టెన్ సౌరభ్ కాలియా నేతృత్వంలోని ఓ పెట్రోలింగ్

# మణికొండ మున్సిపాలిటీలో కృంగిన రోడ్ల కారణంగా బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న ప్రజలు

## ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలను అనేక వినతులు వస్తున్నాయి.

## మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాలి





**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు పూర్తిగా కుంగిపోయి ప్రమాదభరితంగా మారాయని, వీటి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారని మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ప్రజా సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పైప్ లైన్ రోడ్డులో గల పెట్రోల్ బంక్ సమీపం నుంచి అంజలి గార్డెన్ వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. గత ఎన్నికల సమయంలో మంచి పట్టుగా ఉన్న రోడ్డును అన్యాక్రాంతంగా మున్సిపల్ అనుమతులు మంజూరు ఉండి లేకుండా ఒక బిల్డర్ రోడ్డు పగలగొట్టి డ్రైనేజీ వ్యవస్థను సమ కూర్చుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఈ రోడ్డు బాగు చేయడం కోసం మున్సిపల్ నిధులను దుర్వినయోగ పరుస్తూ కాంట్రాక్టర్ రోడ్డు బాగు చేయడం అది కాస్తా ముందుకు సాగి కొంచం దూరంలో కుంగిపోవడం, మళ్లి బాగు చేయడం అది మళ్లి కుంగిపోవడం సర్వ సాధారణంగా మారిందన్నారు. ప్రస్తుతం 2-3 చోట్ల రోడ్డు పూర్తిగా కుంగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురవతుఉన్నారన్నారు. అధికారులు ఎలాంటి ప్రమాదం జరగకముందే నిద్రావస్థ నుంచి జాగృతులై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ నాసిరకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలస్యం నవీన కుమార్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణరావు, గుట్టమీది రాఘేందర్, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, మల్యాద్రినాయుడు, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, దిలీప్ కన్నకంటి, బొడ్డు శ్రీధర్, భానుచందర్, ప్రవీణ్, షేక్ ఆరిఫ్, సుమ, రేఖ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఐటీలో గణిత దినోత్సవం

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మ గాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామనుజన్ జన్మదినం సందర్భంగా మెథమెటిక్స్, హుమానిటిస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా ఒక రోజు గెస్ట్ లెక్చరర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీహెచ్ఎఎల్ మాజీ జనరల్ మెనేజర్ వి.కృష్ణదత, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్రెడ్డి, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ వి.హరిలీలాలు హజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల గణిత అధ్యాపకుడు డాక్టర్ కె.శ్రీహరి శ్రీనివాస రామానుజన్ గురించి వివరించిన తరువాత డాక్టర్ వి.హరిలీలా డిపార్ట్మెంట్ గెస్ట్ లెక్చరర్ గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిధిగా వి.కృష్ణదత్ క్యాంటమ్ కంప్యూటింగ్పై పీపీటీ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పింఆచరు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు డాక్టర్ జి.బాల్రెడ్డి, డాక్టర్ జి.సుధ, డాక్టర్ జి.శాంతి, డాక్టర్ ఎస్.అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధి లక్ష్యం-మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకలా నరేందర్ రెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీలో పార్కుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్రెడ్డి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని లక్ష్మీనగర్ కాలనీ బట్టర్ ఫ్లై పార్కు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు పార్కుకు ఉదయం సాయంత్రం అనేక మంది వస్తుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వాకింగ్ ట్రాక్, బెంచీలు, పిల్లలు ఆడుకునేందుకు ఆట సామాగ్రి, తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలందరికీ ఉపయోగపడేలా పార్కును అధునాతన పద్ధతిలో అభివృద్ధిపరిచి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈ పార్కు పనులు తుదిదశకు చేరుకున్నాయని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రవికాంత్ రెడ్డి, మల్లికార్జున్, కాంట్రాక్టర్ అనిల్, కాలనీ వాసులు పాల్గొన్నారు..

# యువతీ స్కూటీని ఢీకొట్టిన క్రేన్ డ్రైవర్




**గండిపేట్(క్రైం మిర్రర్):** ముందు వెళు_న్న స్కూటీని ఓ క్రేన్ డ్రైవర్ వెనక నుంచి ఢీకొట్టిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రపకారం శనివారం సాయంత్రం పీడీపీ చౌరస్తా నుంచి రాజేంంద్రనగర్ వైపు ఓ యువతి తన స్కూటీపై వెళ్తుంది. ఈ సమయంలో వెనుక నుంచి ఓ క్రేన్ వాహనం కూడా వస్తుంది. రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్దకు రాగానే క్రేన్ డ్రైవర్ సెల్ఫోన్లో మాట్లాడుతూ ముందు వెళ్తున్న యువతి స్కూటీని ఢీకోట్టాడు. ఈ ఘటనలో యువతికి తీవ్ర గాయ్కాలే య్యాయి. యువతిని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ వాహనంతో పారిపోయేందుకు ప్రయత్నించగా స్థానికులు వాహనాదారులు పట్టుకోని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** దిగ్గజ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు. శనివారం మేధావి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 1887 తమిళనాడులోని తమిళ బ్రాహ్మణ అయ్యంగార్ కుటుంబంలో జన్మించారు. డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటారు. శంకర్పల్లి మునిసిపల్ పరిధి భవాని నగర్ కాలనీ కృష్ణవేణి స్కూల్లో శనివారం భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న(1729) గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకుంటాము. డిసెంబర్ 22 ఆదివారం సెలవు దినం కావడంతో ముందస్తుగా డిసెంబర్ 21న పాఠశాలలో 250 కి పైగా గణిత పరికరాలతో ప్రదర్శన అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్, ప్రిన్సిపల్ పాండేశ్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత బెజగం రాజు, చంద్రకుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగంలోనూ ముందంజ వేయలేదు. సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడింది. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ పరిశోధనలకు గణితమే ప్రాతినిధ్యం వహిస్తుంది గణితం కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిగ్ డేటా మిషన్ లెర్నింగ్ సైబర్ భద్రత క్రిప్టోగ్రఫీ వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు సమస్య పరిష్కారానికి గణితమే ప్రధానం గణితంతో సమస్యలను అధిగమించి పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు, శాస్త్రజ్ఞులు తేవడం జరిగింది అని, శ్రీనివాస రామానుజన్ మొదటిగా కనుగొన్న నంబర్ 1729 గా ప్రధానోపాధ్యాయులు పాండేష్ కుమార్ వివరించారు. ప్రపంచంలో గణితం నిరంతరం మారుతున్న రంగాలలో వ్యాపారాలు ప్రభుత్వాలు తమ నిర్ణయాలు తీసుకోవడానికి గణిత నైపుణ్యం పై ఆధారపడతాయి. ఆధునిక ప్రపంచంలో గణిత నైపుణ్యం అత్యంత సాధారణ అనువర్తనాలు వ్యాపారం ఆర్థిక ఇంజనీరింగ్ లో ఉన్నాయి. వ్యాపారంలో ఆర్థిక నిష్పత్తులు ప్రకటనలను లెక్కించటానికి సమాచారం విశ్లేషించడానికి భవిష్యత్తు ఆర్థిక ధోరణులను అంచనా వేయడానికి గణిత నైపుణ్యాన్ని ఉపయోగిస్తారు. ప్రపంచంలో అందరూ ఏదో ఒక రూపంలో గణితం తమ జీవితాలలో వాడడం జరుగుతుందని పేర్కొన్నారు.

# గొల్లపెల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...!

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసి సంబంధించిన , రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు.అనంతరం ధరణి, మీ సేవ దరఖాస్తులను పరిశీలించారు.ఎమ్మార్వో ఆఫీస్కు వచ్చే అన్ని ఫిర్యాదు లను స్వతరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులకు అందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు .కలెక్టర్ వెంట, ఆర్డీవో మధు సుధను,డిపిఓ,రఘు వరుణ్,ఎమ్మార్వో, మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వరకు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం

## ఖాతాదారులు ఈనెల 28 లోపు లావాదేవీలు జరుపుకోవాలి

## నాంపల్లి మండలం ఏ పి జి వి బి మేనేజర్ మహాలక్ష్మి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** భారత ప్రభుత్వం ఆర్థిక సేవల శాఖ (డి ఎఫ్ ఎస్) ద్వారా జారీ చేసిన లేఖ ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏ పి జి వి బి), తమ కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య 01.01.2025 నుండి ఆయా రాష్ట్రాల ప్రకారం విభజించబడుతుందని నాంపల్లి మండల ఏ పి జి వి బి మేనేజర్ మహాలక్ష్మి బ్యాంకు సిబ్బందితో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఏ పి జి వి బి కు చెందిన 493 శాఖలు తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టి జి బి) లో విలీనం అవుతాయని, విభజన ప్రక్రియలో భాగంగా సాంకేతిక సమస్యల వల్ల 28.12.2024 నుండి 31.12.2024 వరకు బ్యాంకింగ్ సేవలు ఈ నాలుగు రోజులు (యు పి ఐ, ఏ టి ఎమ్, మొబైల్ బ్యాంకింగ్) అందుబాటులో ఉండవని, తాత్కాలిక అంతరాయం ఉంటుందనే దృష్ట్యా ముందుగానే నాంపల్లి మండలం ఏ పి జి వి బి పరిధిలోని కస్టమర్లకు బ్యాంకు మేనేజర్ ఈ నెల 28 లోపు మీ లావాదేవీలను ప్రణాళిక ప్రకారం చేసుకోవాలని కోరారు. బ్యాంకు పేరు మార్పు జరుగుతున్నందున కస్టమర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దని మన బ్యాంక్ ఇప్పటి ఎక్కడ ఉందో అదే స్థానములోనే కొనసాగుతుందని. మీ ఖాతా నంబరు ఏ మాత్రం మారదని, ఏపి జి వి బి యు పి ఐ నుండి డీ-రిజిస్టర్ చేసుకొనిటి టి జి బి పేరుతో మళ్లీ యు పి ఐ రిజిస్టర్ చేసుకోవాలని. వి-మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్స్ అన్ఇన్స్టాల్ చేసుకోవాలని, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్స్ అన్ఇన్స్టాల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ వినియోగ దారులు టి జి బి ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలకు నమోదు చేసు కోవాలని మార్గదర్శకాలు జారీ చేశారు. వివరాల కొరకు బ్యాంకు సిబ్బందిని సంప్రదించగలరు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ బాలకృష్ణ, క్యాష్ ఇయర్ అనుదీప్, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ , క్యాష్ ఇయర్ అనిల్, బ్యాంకు మిత్ర కామిశెట్టి సైదమ్మ విలేకరులు పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.